


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 15 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 21 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-



### టీటీడీ ఈవో సంచలన వ్యాఖ్యలతో

## లడ్డూ సెగలు

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూలో జంతువుల నూనెలు కలిపారంటూ సీఎం చంద్రబాబు, టీడీపీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వివాదంలోకి కేంద్ర మంత్రులు కూడా ప్రవేశించారు. అలాగే మిగతా 2లో..

## శివసేనకు పెరుగుతున్న ముస్లింల మద్దతు



**ముంబై :** మహారాష్ట్రలో గతంలో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి మహావికాస్ అఘాడీ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన శివసేన ఉద్ధవ్ వర్గం తాజాగా లోక్ సభ ఎన్నికల్లో సాధించిన ఫలితాలు తమ మిత్రులనే మిగతా 2లో..

### కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ వైద్యులు

## నిరసనలకు ముగింపు!



కోల్‌కతా: ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన కోల్‌కతా వైద్య విద్యార్థులు తాజాగా తమ ఆందోళనను విరమించారు. శనివారం నుంచి విధుల్లో చేరతామని ప్రకటించారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ పలు డిమాండ్లతో 42 రోజులుగా వీరు నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నివాసంలో జూనియర్ వైద్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లకు మమత మిగతా 2లో..

### వందరోజుల పాలనలో

# ఎదురీత



*ఆయన నోట్లో ఏముందో కానీ.. అధికారం చేపట్టిన 100 రోజుల్లో నిజంగానే కూటమి ప్రభుత్వం అనేక సమస్యలు ఎదుర్కొంది. ఈ సమస్యలను చంద్రబాబు సవాళ్లుగానే తీసుకున్నారు. చంద్రబాబు తరచుగా ఒక మాట అంటూ ఉంటారు. సవాళ్లను మేం అవకాశాలు మార్చుకుంటాం. ఫైట్ చేస్తాం అని. మరి ఆయన నోట్లో ఏముందో కానీ.. అధికారం చేపట్టిన 100 రోజుల్లో నిజంగానే కూటమి ప్రభు త్వం అనేక సమస్యలు ఎదుర్కొంది. ఈ సమస్యలను చంద్రబాబు సవాళ్లుగానే తీసుకున్నారు. ఆవిధంగా నే పనిచేశారని చెప్పాలి. అధికారంలోకి వచ్చిన వారం పది రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ దుమారం రేగింది. హత్యలు, కొట్లాటలతో రాష్ట్రం అట్టుడికింది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
తొలి రోజుల్లో చూసి చూడనట్టు వ్యవహరించినా.. తర్వాత వైసీపీ అధినేత జగన్‌దూకుడు పెంచి.. ఢిల్లీలో ధర్నా చేయడంతో చంద్రబాబు స్పందించి.. తమ్ముళ్లకు పదే పదే వార్నింగులు ఇచ్చారు. ఇది ఆయనకు పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు.. ఇసుక విషయాన్ని కూడా తమ్ముళ్లు రాజకీయంగా మార్చుకున్నా రు. అప్పుడే ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించారు. కానీ, ఇంతలోనే అనంతపురం, ఉభయ గోదావరి జిల్లాల్లోఇసుక కేంద్రంగా ఇబ్బందులు తెరమీదికి వచ్చాయి. వీటిని కూడా అధిగమించారు. ఇక, ఈ వంద రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. విజయవాడవరదలు, కాకినాడ జిల్లాలో ఏలేరు సృష్టించిన వరదలతోపాటు ఫస్ట్ ఏలూరు జిల్లాలో ఎర్రవాగు పొంగి గ్రామాలు, పంట పొలాలు నీట మునిగాయి. ఈ సవాళ్ల నుంచికూడా బయటపడే ప్రయత్నంలో చంద్రబాబు మిగతా 2లో..

### వైసీపీలో మరో

## బిగ్ వికెట్ డౌన్

### జగన్ సన్నిహితుడు గుడ్ బై



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేశారు. ఈ క్రమంలో సామినేని శుక్రవారం జగ్గయ్యపేటలో అభిమానులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు మిగతా 2లో..

### రాష్ట్ర అతిథులకు జ్ఞాపికలుగా మన

## హస్త కళాకారుల కళాకృతులు



**లేపాక్షి సంస్థకు చెందిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు పరిశీలించిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రికి కేటాయించిన బడ్జెట్లో 40 శాతమే వినియోగించి... 60 శాతం తన సొంత సొమ్ము వినియోగించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలకు, వేడుకలకు రాష్ట్ర అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి, సత్కరిస్తారు. అదే విధంగా మన రాష్ట్రం తరపున ఇతర రాష్ట్రాలకుగానీ, దేశ రాజధానికిగానీ వెళ్ళినప్పుడు మిగతా 2లో..

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా !

### వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు!

### అభివృద్ధి చేసి చిత్తూరు ప్రజల రుణం తీర్చుకుంటా

### గ్రామప్రజల నడుమ బంగారు పాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్



**బంగారుపాళ్యం, విశ్వంవాయిస్ న్యూస్ :** యువ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5ఏళ్లలో చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని అన్నారు. గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 మిగతా 2లో..

### కాదంబరీ జెత్వానీ కేసులో

## కీలక పరిణామాలు

### హైకోర్టుకెక్కిన ఐపీఎస్..!




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో సంచలనం రేపుతున్న ముంబై నటి కాదంబరీ జెత్వానీ వేధింపుల వ్యవహారంలో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు కింది స్దాయి సిబ్బంది కూడా ఇప్పటికే సస్పెండ్ అయ్యారు. వీరిపై మిగతా 2లో..

## సీఎంగా ఉండి అబద్ధాలా ?

### రెండు నెలలు ఎందుకు లేటు ?లడ్డూ వివాదంపై జగన్ ప్రశ్నలు..!





**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో తాజాగా సీఎం చంద్రబాబు లేవనెత్తిన తిరుమల లడ్డూ వివాదంపై వైసీపీ అధినేత జగన్ ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. సీఎంగా ఉంటూ అబద్దాలు చెప్పడం ధర్మమా అని ఆయన్ను ప్రశ్నించారు. దేవుడిని రాజకీయాలకు వాడుకోవాలన్న దుర్మార్గ మిగతా 2లో..

## అప్పుడు ఏం చేసారు

### తిరుమల లడ్డూ వివాదంపై షర్మిల వ్యాఖ్యలు..!!



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూ వివాదం పై రాజకీయ చర్చ కొనసాగుతోంది. తాజాగా లడ్డుకు వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని తాజా లాబ్ నివేదిక బయటకు వచ్చింది. దీంతో, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం పైన సీబీఐ విచారణ చేయాలని వైసీపీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. పీసీసీ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేసారు. విచారణ చేయాలని డిమాండ్ చేసారు. పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు వాడటం చిన్న విషయం కాదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఇంత పెద్ద విషయాన్ని చంద్రబాబు అంత ఈజీగా ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. 100 రోజుల ముందే తెలిస్తే.. అప్పుడే ఎందుకు బయటపెట్టలేదని

## కవిత పొలిటికల్ రీ ఎంట్రీ

### గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్న కేసీఆర్..



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయాలలో మళ్ళీ దూకుడు చూపించడానికి ముహూర్తం ఫిక్స్ చేశారా? రాజకీయాలలో మళ్ళీ కవిత యాక్టివ్ కావడం కోసం గ్రౌండ్ వర్క్ వేగంగా జరుగుతోందా? వచ్చే లోకల్ బాడీ ఎన్నికల కోసం కవితా సన్నద్ధమవుతున్నారా? ఇది ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలలో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది. మళ్ళీ రాజకీయాల్లో కవిత రీ ఎంట్రీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణం లో జైలుకు వెళ్లడం కారణంగా తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ రాజకీయాలలో యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. దీనికోసం అధినేత కేసీఆర్ నుంచి కూడా సానుకూల సంకేతాలు వచ్చాయని పార్టీ శ్రేణులలో చర్చ జరుగుతుంది. అయితే రానున్న లోకల్ బాడీ ఎన్నికలను మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## లడ్డూ సెగలు

రెండు తెలుగు రాష్ట్రాలకు వివిధ పార్టీల నేతలు కూడా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ (టీటీడీ) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) శ్యామలరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీవారి లడ్డూపై కొంతకాలంగా భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా నాణ్యత లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో లడ్డూ నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడానని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వారు సైతం నాణ్యత విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. లడ్డూ రుచిగా, నాణ్యతతో ఉండాలంటే నెయ్యి నాణ్యంగా ఉండాలని పోటు సిబ్బంది తనకు సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో నెయ్యి నాసిరకంగా ఉందని దాన్ని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ కు చెప్పామన్నారు. "నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు టీటీటీకి సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధారణ కోసం బయట ల్యాబ్స్ పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత కాంట్రాక్టర్లు నాణ్యత పెంచారు" అని ఈవో శ్యామలరావు తెలిపారు. "స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరా చేయాలంటే దానికి వేరియబుల్ రేట్లు ఉన్నాయి. కాంట్రాక్టర్లు ఎవరూ కూడా ఉచితంగా దాన్ని సప్లై చేయరు. వారికి కూడా ఇది వ్యాపారం కాబట్టి ఫ్రీగా ఇవ్వరు. రకాన్ని బట్టి కిలో రూ.320 నుంచి రూ. 411 వరకు రేట్లు ఉన్నాయి. అంత తక్కువ రేటులో ఎలా సప్లై చేస్తారనేది చూస్తే.. ఆ రేట్లు పరిశీలిస్తే.. ఆ రేట్లకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని సరఫరా చేయడం వీలు కాదంటున్నారు. ఈ విషయాన్ని నిపుణులు కూడా చెబుతున్నారు" ఈవో శ్యామలరావు తెలిపారు. "అలాగే స్యాధారణ ప్రజలు కూడా చెబుతున్నారు. మనం బయట నెయ్యి కొంటే ఎంతకు వస్తుందనేది మనకు కూడా తెలుసు. క్వాలిటీ నెయ్యి కావాలంటే ఎంత రేటు పెట్టాలో మనకు కూడా తెలుసు. అలాంటిది అంత తక్కువ రేటుకు కొనడం వల్ల.. మొదటే మనకు దెబ్బ. తక్కువ రేటు పెడితే క్వాలిటీపై దాదాపు కంట్రోల్ ఉండదు. మనకు సొంతంగా ల్యాబ్స్ లేవు. బయట ల్యాబ్‌లపై ఆధారపడాల్సిందే. రేట్లు కూడా తక్కువ. ఈ మూడు పరిస్థితుల్లో అసలు క్వాలిటీ నెయ్యి రాదనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. అయితే ఇందుకు కారణాలేంటో విశ్లేషించాం. కరెక్ట్ స్టెప్స్ తీసుకోవడానికి ఎనాలిసిస్ చేశాం. ఏఆర్ డెయిర్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తప్ప మిగతా సప్లయిర్స్ అంతా బాగానే ఉన్నారు" అని శ్యామలరావు వెల్లడించారు. "నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధారణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్ కు పంపించాం. ఎన్‌డీడీబీ చాలా పేరున్న ల్యాబ్. ఇది గుజరాత్‌లోని ఆనంద్ లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారం రోజుల్లోనే రెండు విభాగాలుగా ల్యాబ్ నివేదికలను ఇచ్చింది. ఇందులో నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది" శ్యామలరావు బాంబు పేల్చారు. "తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలోనే కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు దిగాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీని కూడా ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం టీటీడీ చరిత్రలో ఇదే మొదటిసారి" అని ఈవో శ్యామలరావు తెలిపారు.

## శివసేనకు పెరుగుతున్న ముస్లింల మద్దతు

ఆశ్చర్య పరిచాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ముస్లిం ప్రాబల్యం ఉన్న సీట్లను శివసేన ఉద్ధవ్ వర్గం దక్కించుకుంది. దీంతో ఇప్పుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అక్కడే పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇది కూటమిలో భాగమైన కాంగ్రెస్ ను చికాకు పెడుతోంది. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. వీటిలో సత్తా చాటుకునేందుకు మహావికాస్ అఘాడీ కూటమి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన ఉద్ధవ్ వర్గం సీట్ల పంపకాలపై చర్చలు జరుపుతున్నాయి. వీటిలో ముంబై పరిధిలోకి వచ్చే ఆరు మైనార్టీల ప్రాబల్యం ఉన్న సీట్లను ఇప్పుడు ఉద్ధవ్ సేన అడుగుతోంది. దీంతో ఆయా సీట్లలో ఇన్నాళ్లూ పాతుకుపోయిన కాంగ్రెస్ పార్టీ వాటిని వదులుకునేందుకు సిద్ధపడడం లేదు. దీంతో చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇదంతా ఓ ఎత్తయితే అసలు ముస్లిం ప్రాబల్యం ఉన్న సీట్లను శివసేన ఉద్ధవ్ వర్గం ఇంతలా పట్టుబట్టి అడుగుతుండటం రాష్ట్రంలో రాజకీయ పరిశీలకుల్ని సైతం ఆశ్చర్య పరుస్తోంది. ఎందుకంటే బాల్ థాక్రే హయాం నుంచీ పూర్తిగా హిందూ అజెండాతో పనిచేసిన శివసేన అంటేనే ముస్లింలకు పడదు. అలాంటిది కాంగ్రెస్, ఎన్సీపీలతో జతకట్టి హిందూ అజెండాను పక్కనబెట్టిందన్న ఆరోపణలతో శివసేన చీలిపోయింది కూడా. అందులో నుంచి వచ్చిన షిండే వర్గం ఉద్ధవ్ థాక్రేను పదవీచ్యుతుడిని చేసి బీజేపీతో కలిసి అధికారం చేజిక్కించుకుంది. దీంతో చేసేది లేక కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి రాజకీయాలు చేస్తున్న ఉద్ధవ్ వర్గానికి ఇప్పుడు వారి ఓటు బ్యాంక్ అయిన ముస్లింలు చేరువవుతున్నారు. ఇదే విషయాన్ని తాజా లోక్ సభ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. దీంతో ఇప్పుడు శివసేన ఉద్ధవ్ వర్గం ముంబై పరిధిలోని ఆరు ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలు బైకుల్లా, కుర్లా, ఘట్కోపర్, వెర్సోవా, జోగేశ్వరీ ఈస్ట్, మాహింలో పోటీ చేస్తామంటోంది. కానీ కాంగ్రెస్ వీటిని ఇచ్చేందుకు ఇష్టపడటం లేదు.

## వంద రోజుల పాలనలో...

సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఇక, కీలకమైన రాజధాని నిర్మాణానికి సంబంధించి, పోలవరం నిర్మాణానికి సంబంధించి చంద్రబాబు వచ్చీ రావడంతోనే అడుగులు వేయడం ప్రారంభించారు. వీటికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే ప్రయత్నంలో బడ్జెట్‌లో 15 వేల కోట్ల రూపాయ లు అదేవిధంగా సొంతగా మరో 15 వేల కోట్లరూపాయలు సాధించేందుకు ప్రయత్నించి.. సక్సెస్ అయ్యా రు. ఇవి వచ్చే కొన్ని రోజుల్లోనే రాష్ట్రానికి అందనున్నాయి. ఇక, పారిశ్రామికంగా కొంత నష్టం వాటిల్లింది. అనకాపల్లి జిల్లాలోని ఫార్మా సెజ్‌లోను.. తర్వాత విశాఖలోని మరో పారిశ్రామిక వాడలోనూ సంభవించిన అగ్ని ప్రమాదాల్లోపలువురు మృతి చెందారు. వీరి విషయంకూడా చంద్రబాబుకు సవాళ్లను సృష్టించింది. అయినప్పటికీ.. చంద్రబాబు ఎదురీదారనే చెప్పాలి. మొత్తానికి ఈ 100 రోజుల పాలనలో ఎదురీతలు తప్పక పోవడం గమనార్హం. కొసమెరుపు ఏంటంటే.. విజయవాడ వరదల సమయంలోనే సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేసింది. ఈ విషయంలో నిమిషం కూడా ఆలోచించకుండా.. అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొన్న ఆదిమూలంను పార్టీ నుంచి తక్షణం సస్పెండ్ చేసిన చంద్రబాబు.. మరకలు పార్టీకి అంటకుండా జాగ్రత్త పడ్డారు.

### కొత్త ఊపిరి పోసిన టీడీపీ కూటమి వంద రోజుల పాలన

ఏపీకి భరోసా లేకుండా లేని నాడు, ఏపీ అన్ని విధాలుగా నష్టపోతున్న నేపథ్యంలో అసలు ఆశలు అన్నవి ఆవిరి అయిన వేళ ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టింది. మూడు పార్టీలు కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఏపీలో ఇదే తొలిసారి. ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు అలాగే ప్రజల కోసం తపన పడే పవన్ కళ్యాణ్, కేంద్రంలో రెండు టెర్ములు సక్సెస్ ఫుల్ గా అధికారాన్ని అందుకుని ప్రజలకు మేలైన పాలన సాగించిన బీజేపీ కలసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని స్థాపించాయి. జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. అలా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి సరిగ్గా సెప్టెంబర్ 20తో వంద రోజులను పూర్తి చేసుకుంది. ఈ వంద రోజులలో ప్రభుత్వం ఏమి చేసింది అన్నది అంతటా చర్చించాల్సిన విషయమే. నిజానికి ఒక ప్రభుత్వానికి వంద రోజులు అన్నది చాలా చిన్నది. అయినా సరే ఈ వంద రోజులలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలలో కొత్త భరోసా కల్పించింది. ఏపీని గాడిన పెట్టేందుకు అన్ని రకాలైన చర్యలు తీసుకుంది. మొదటి రోజు నుంచే ఏపీకి రాజధాని ఆవశ్యకతను గుర్తించి అమరావతిని మళ్లీ పూర్వపు దారిలో నడిచేలా చర్యలకు ఉపక్రమించింది. అమరావతిలో ఎన్నో నిర్మాణాలు మొదలెట్టిన గత ప్రభుత్వం దిగిపోగానే వైసీపీ వచ్చి వాటిని అలా వదిలేసింది. అయితే తిరిగి టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే పాత నిర్మాణాలను పరిశీలించి వాటిని ఎక్కడ నుంచి నిర్మాణం పనులు ప్రారంభించవచ్చు అన్నది నిపుణులతో చర్చించి ఒక గాడిన పెట్టే కార్యక్రమం ఆరంభించింది. అంతే కాదు అమరావతి రాజధాని అంటే దాని చుట్టూ తుప్పలతో అడవిని తలపించేలా ఉన్న వాటిని అన్నీ తొలగించేలా పెద్ద ఎత్తున జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దాని కోసం 37 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ద్వారా అమరావతికి కొత్త రూపు ఇవ్వడానికి ప్రయత్నాలు స్టార్ట్ చేసింది.

## నిరసనలకు ముగింపు !

అంగీకరించారు. కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను బదిలీ చేశారు. నూతన కమిషనర్‌గా మనోజ్ కుమార్ వర్మను నియమించారు. శరన్నవరాత్రులకు సిద్ధమవుతున్న బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం.. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెడ్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించనున్నట్లు సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. అనంతరం రెండో విడతగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ తో సమావేశమయ్యారు వైద్యులు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లలో ప్రభుత్వం చాలా వాటిని నెరవేర్చడంతో వైద్య విద్యార్థులు తమ ఆందోళనను ముగిస్తున్నట్లు గురువారం వెల్లడించారు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు స్వస్థ భవన్ నుంచి సీబీఐ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాలని యోచిస్తున్నారు. ఆర్జీ కర్ అత్యాచారం,హత్య కేసుకు న్యాయం చేయాలని వైద్యులు కోరుతున్నారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, జవాబుదారీతనం డిమాండ్ చేయడం లక్ష్యంగా ఈ మార్చ్ జరగనుంది. మార్చ్ తరువాత, స్వస్థ భవన్ వద్ద ప్రస్తుత ధర్నా మధ్యాహ్నానికి ముగియనుంది. ఇది వారి నిరసన ప్రయత్నాలలో కొత్త దశను సూచిస్తుంది. మాజీ ప్రిన్సిపల్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు దానం నాగేందర్‌పై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు: నీచ భాష అంటూ కేటీఆర్ ఫైర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనలో ఆర్జీ కర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దయింది. బంగాల్ మెడికల్ కౌన్సిల్ ఆయన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. బెంగాల్ మెడికల్ యాక్ట్-1914లోని పలు నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పశ్చిమబెంగాల్ మెడికల్ కౌన్సిల్ అధికారులు తెలిపారు. కాగా, సందీప్ ఘోష్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ విభాగాన్ని ఇటీవల కోరింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 7న మెడికల్ కౌన్సిల్ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించగా.. మాజీ ప్రిన్సిపల్ నుంచి స్పందన రాకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సందీప్ ఘోష్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడంపై జూనియర్ వైద్యులు స్పందించారు. ఇది మరణించిన తమ సోదరి సాధించిన విజయంగా అభివర్ణించారు. ఘోష్ అరెస్టైన మరుసటి రోజే అతని మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు కావాల్సి ఉందన్నారు. ఎట్టకేలకు పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకోవడంపై జూనియర్ డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

## బిగ్ వికెట్ డౌన్

ప్రకటించారు.పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, సరైన గుర్తింపు రాలేదని సామినేని అన్నారు. తన ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడానికే రాజీనామా చేసినట్లు తెలిపారు. తనతో కలిసొచ్చే వారిని జనసేనలోకి ఆహ్వానించేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. కాగా ఎల్లుండి ఆయన జనసేన పార్టీలో చేరనున్నారు. సామినేని ఉదయభాను గతంలో కాంగ్రెస్‌లో కొనసాగారు. ఆయన 1999, 2004లలో రెండు సార్లు వరసగా జగ్గయ్యపేట నుంచి గెలిచారు. వైఎస్ఆర్ మరణం తర్వాత సామినేని ఉదయభాను వైసీపీలో చేరారు. జగన్ ఆయనకు 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు.అయితే 2014లో ఓడిన ఉదయభాను 2019లో గెలిచారు. పార్టీ కూడా అధికారంలోకి రావడంతో మంత్రి పదవిపై సామినేని ఆశలు పెట్టుకున్నారు.

## కీలక పరిణామాలు

తదుపరి చర్యలకు ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో వారు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. దీంతో ఇందులో ఒకరైన ఓ ఐపీఎస్ అధికారి హైకోర్టును ఆశ్రయించారు. కాదంబరీ జెత్వానీపై వేధింపుల వ్యవహారంలో ఇప్పటికే సీనియర్ ఐపీఎస్ లు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వీరిపై తదుపరి చర్యలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో వీరిలో ఒకరైన ఐపీఎస్ కాంతి రాణా టాటా ఇవాళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ టాటా దాఖలు చేసుకున్న పిటిషన్ పై హైకోర్టు స్పందించింది. కాదంబరీ జెత్వానీపై వేధింపుల కేసులో అరెస్టు కాకుండా కాంతి రాణా టాటా దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై సోమవారం విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది.

## హస్త కళాకారుల కళాకృతులు

మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రదానం చేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మన రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఉప ముఖ్యమంత్రివర్యుల సదాలోచన. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసి దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు... ఇలా పలు కళాకృతులు పరిశీలించారు. ఎంపిక చేసినవాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని నిర్ణయించారు.

**కుమార్తె ముచ్చట తీర్చిన ఉప ముఖ్యమంత్రి :** లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రివర్యులు, వారి కుమార్తె ఆద్య తిలకించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కళ్యాణ్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమార్తెకు అందించారు.

## సీఎంగా ఉండి అబద్ధాలా ?

మనస్తత్వం చంద్రబాబుది అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో వైఫల్యం, వరదల్లో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జత్వానీ వివాదంతో పాటు లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని చంద్రబాబు జగన్ తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు 100 రోజుల్లో చేసిన మోసాలు చాలా ఉన్నాయని జగన్ ఆరోపించారు. మంచి ప్రభుత్వం తమది అని చెప్పుకుంటూ స్టిక్కర్ లు అతికిస్తున్నారని ఆక్షేపించారు. వంద రోజుల్లో సూపర్ సిక్స్ లేదూ..సూపర్ సెవెనూ లేదన్నారు. పాలనా లేదన్నారు. ప్రజలకు చెప్పినవి అన్ని కూడా అబద్ధాల మూటగా ,చంద్రబాబు దోషిగా నిలబడ్డాడన్నారు. ఎన్నికలకు వెళ్లినపుడు కార్యకర్తలను పంపించి బాగా ప్రచారం చేశారని, చిన్న పిల్లలు కనిపిస్తే 15 వేలు నీకు..నీకు అని అన్నారని జగన్ గుర్తుచేశారు. ప్రతి ఇంటిలో ఏదో ఒకటి చెప్పి దుర్మార్గ ప్రచారం చేశారన్నారు. తిరుపతి లడ్డూల కల్తీపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పగలరా? వంద రోజుల్లో చంద్రబాబు చేసింది మోసం..మోసం.మోసం అని జగన్ విమర్శించారు. అన్ని వ్యవస్థలను చంద్రబాబు తిరోగమనం చేశారన్నారు. పిల్లలకు ఫీజ్ కట్టుకోలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారన్నారు.ఆరోగ్య శ్రీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ఎన్నికల కోడ్ వచ్చిన దగ్గర్నుంచి ఇప్పటి వరకు ఒక్క బిల్ క్లియర్ అవ్వలేదన్నారు. 108 సిబ్బందికి జీతాలు లేవన్నారు. అలాగే ఆరోగ్య ఆసరా పట్టించుకున్న నాథుడూ లేడన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చెయ్యడానికి అడుగులు పడుతున్నాయని జగన్ ఆరోపించారు. రైతులు పూర్తి గా రోడ్డున పడ్డారని, ..రైతు భరోసా లేదు, పెట్టుబడి సాయం లేదు, ఉచిత పంటల బీమా లేదని జగన్ విమర్శించారు. తమ దగ్గర బంధువులు అయిన సంస్థలపై దాడులు చేసారని పోలీసు అధికారులను నటి జత్వానీని అడ్డు పెట్టుకుని సస్పెండ్ చేశారని జగన్ ఆరోపించారు. వరదల సమయంలో అలెర్ట్ ఉన్నా కూడా చంద్రబాబు సమీక్ష చెయ్యలేదన్నారు.

## తోటి గ్రామీణ వైద్యులకు బాసటగా నిలిచిన
# పీఎంపీలు,ఆర్ఎంపీలు



విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ : ఇటీవల విజయవాడ వరదలకు ఇబ్బందులకు గురైన తమ తోటి గ్రామీణ వైద్యులు నూట అరవై మందికి ఫెడరేషన్ ఆఫ్ కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్స్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ది గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సహకారంతో మూడు లక్షల ఇరవై వేల రూపాయల కిరాణా వస్తువులు,మూడు లక్షల ఇరవై వేల రూపాయల నగదు విరాళాలు గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వీబీటీ రాజు, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎమ్ఎన్ రాజు,రాష్ట్ర అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి కే కృష్ణమూర్తి, పీఎంపీల రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు,ఆర్ఎంపీ ల రాష్ట్ర కోశాధికారి పి నాగేంద్రరావు,టీఎమ్ కొండారెడ్డి, పి సత్యనారాయణ, నంద్యాల జిల్లా కార్యదర్శి అర్ సురేష్ బాబు, విజయవాడ అర్బన్ అధ్యక్షులు విద్యాసాగర్, రహమాన్ ఖాన్,ఎమ్ రమేష్ లతో పాటు ఎన్టీఆర్ జిల్లా నాయకులు, విజయవాడ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా !

గ్రామాలను స్పృశిస్తూ 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయనివిధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 45రోజులపాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జిఓ.1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు... 5కోట్లమంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదు. పాదయాత్ర సమయంలో ప్రతి 100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయివేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాను. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వరోజు (3-2-2023)న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించాను. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికుల చెప్పిన మీదట ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చాను. పాదయాత్ర సమయంలో మీరు నాపై చూపిన అభిమానానికి రుణం తీర్చుకోవడానికి ఈరోజు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో మంత్రిగా మీ ముందుకువచ్చాను. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారు. తరచూ డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతోంది. ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకుమించిన భారంగా మారింది. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోపే ఈరోజున బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నాను. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీబాధితులు వ్యయప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది. యువగళం సందర్భంగా కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై అభిమానాన్ని చూపి, ఈరోజు రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట: లోకేష్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

## కవిత పొలిటికల్ రీ ఎంట్రీ

కవిత చాలా చాలెంజింగ్ గా తీసుకుంటున్నట్టు, దానికోసం ఇప్పటినుంచే ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు కూడా చర్చ జరుగుతుంది. రేవంత్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోండి: కాంగ్రెస్ వైఖరిపై హరీశ్ రావు ఫైర్ తన నివాసంలో పార్టీకి చెందిన కీలక నేతలతో మంతనాలు మళ్లీ పొలిటికల్ గా బలంగా చాలా గ్రాండ్ గా రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్న కవిత అందుకు తన సెంటిమెంటును నమ్ముకున్నారన్న వార్తలు కూడా వస్తున్నాయి. రాజకీయాలలో మళ్ళీ యాక్టివ్ కావాలని భావిస్తున్న కవిత ఈ క్రమంలోనే గత వారం రోజులుగా తన నివాసంలో పార్టీకి చెందిన కీలక నేతలతో మంతనాలు సాగిస్తున్నారని సమాచారం. బతుకమ్మ పండుగతో రంగంలోకి కవిత ఇక పార్టీ శ్రేణుల నుంచి సానుకూల స్పందన రావడంతో, మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కావడానికి ఎప్పుడు బరిలోకి దిగాలి అన్న అంశం పైన కవిత రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. పార్టీ అధినేత కేసిఆర్ తో చర్చించిన తర్వాత తన సెంటిమెంట్ అయిన బతుకమ్మ పండుగ తో రంగంలోకి దిగాలని కవిత భావిస్తున్నట్లుగా తెలుస్తుంది. కవిత గ్రాండ్ ఎంట్రీ అప్పుడే ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగను విశేషంగా ప్రచారం చేసిన కవిత తాను మళ్ళీ పొలిటికల్ గా రీ ఎంట్రీ ఇవ్వడానికి కూడా బతుకమ్మ పండుగను ఉపయోగించుకోవాలని ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే అక్టోబర్ 1 లేదా 2వ తేదీన కవిత పొలిటికల్ రీ ఎంట్రీని గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. మహిళలను ఆకట్టుకునేలా కవిత వ్యూహం తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత మహిళలను తమ వైపుకు తిప్పుకోవడానికి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని గృహలక్ష్మి పథకాన్ని అందించి రేవంత్ సర్కార్ శతవిధాల ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలో కవిత రీ ఎంట్రీ తో ముఖ్యంగా మహిళ లోకాన్ని ఆకట్టుకోవాలని, బతుకమ్మ సంబరాల పేరుతో ప్రజలలోకి కవిత వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను నిర్వహించి తద్వారా మహిళలను తమ వైపుకు తిప్పుకునేలా కవిత చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో కీలక భూమిక పోషించనున్న కవిత ఇక పొలిటికల్ గా రీ ఎంట్రీ తో లిక్కర్ స్కాం లో తనను ఇరికించిన విధానాన్ని, బిజెపి, కాంగ్రెస్ ల అసమర్ధ పాలనను కవిత టార్గెట్ చేస్తారని చెబుతున్నారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో కవిత కీలక భూమిక పోషిస్తారని కూడా చర్చ జరుగుతుంది.

## అప్పుడు ఏం చేసారు

ప్రశ్నించారు వైఎస్ షర్మిల. లడ్డూ వివాదం పై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శరన్నవరాత్రులకు సిద్ధమవుతున్న బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం.. కాంగ్రెస్ ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని.. సీబీఐ విచారణ కోరుతూ హోంశాఖకు లేఖ రాసారు. లడ్డూ వివాదం పై ప్రధాని, హోంమంత్రి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా వాడుకోవడానికే ఇప్పుడు బయట పెట్టారా అంటూ వ్యాఖ్యానించారు. సీబీఐ ఎంక్వైరీ జరగకపోతే తప్పు ఎవ్వరూ చేశారనే విషయం బయటికీ రాదని పేర్కొన్నారు. ఒకవేళ నిజంగానే తప్పు జరిగితే.. వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలిని డిమాండ్ చేసారు. లేకుంటే మళ్లీ ఇలాంటి ఘటనలు జరిగే అవకాశం షర్మిల వ్యాఖ్యానించారు.

# ఎడిటర్ వాయిస్

## చదువులున్నా కొలువులేవీ!

దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమౌతున్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిపోయి ఉన్న పరిశ్రమలే సమస్యల వలయంలో చిక్కుకొని దేశ వ్యాప్తంగా మూతపడుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదు. ముఖ్యంగా గత రెండేళ్లు కరోనా మహమ్మారి విలయతాండవం చేయడంతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో చాలా పరిశ్రమల యజమానులు చేతులెత్తేసి పరిశ్రమలను షట్‌డౌన్ చేసేశారు. దేశవ్యాప్తంగా మూతపడిన చిన్న, పెద్ద తరహా పరిశ్రమల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతా రాహిత్యంతో, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నది. మరోవైపు ఎలక్షన్ల ముందు దేశ వ్యాప్తంగా ఆ యా పార్టీల నాయకులు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తాం మీ జీవితాలలో వెలుగులు నింపుతాంఅని వాగ్దానం చేసిన ఆ నోటి నుండే తీరా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల ఉసురు తీస్తున్న వైనం సిగ్గుచేటు.

ఏ విధంగా చూసినా చదువుకున్న పేద, మధ్య తరగతి యువత తమ పొట్ట నింపుకోవడం, తమకున్న విద్యతో, డిగ్రీలతో తన కుటుంబ సభ్యులను పోషించుకోవడం కూడా గగనకుసుమంగా మారింది. ముందు వెనుక ఏమీ లేని చదువుకున్న నిరుపేద, మధ్య తరగతి యువత ఎటూ పాలుపోని స్థితిలో వ్యవసాయ కూలీలుగా, పరిశ్రమలలో కార్మికులుగా మారిపోతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలనోర్చి తమను చది వించిన తల్లిదండ్రులకు న్యాయం చేయలేక సతమ తమ వుతున్నారు. కేంద్ర ప్ర భుత్వం నిరుద్యోగ యు వతకు జీవనోపాధి కల్పించేలా సత్వరమే చర్యలు తీసు కోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# చంద్రబాబుది రక్తచరిత్ర పాలన

- చంద్రబాబు వందరోజుల పాలన... బొందపెట్టిన పాలన
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే భాధ్యత పురంధేశ్వరి తీసుకోవాలి
- వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టి.జె.ఆర్.సుధాకర్ బాబు ధ్వజం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు వంద రోజుల పాలన బొందపెట్టిన పాలన అని మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్బాబు ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అదితి గృహంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. చంద్రబాబు ఒక విఫల ముఖ్యమంత్రి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. ఆ బాధ్యత పవన్, పురందేశ్వరి తీసుకోవాలన్నారు. హామీలు అమలయ్యే వరకు ప్రజల తరపున పోరాడతామన్నారు. చంద్రబాబు వంద రోజుల పాలనపై టీడీపీ, జనసేన, బీజేపీలు సంయుక్తంగా జబ్బలు చరుచుకుంటున్నాయని, ఇది వంద రోజుల పాలన కాదని.. అది బొందపెట్టిన పాలన అని మాజీ సుధాకర్ బాబు మండిపడ్డారు.



చంద్రబాబుది రక్తచరిత్ర పాలన అన్న ఆయన, పరిపాలనలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని స్పష్టం చేశారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తన మరిది చేసే నేరాలు, ఘోరాలపై కిక్కురుమనడం లేదని గుర్తు చేశారు.ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి తీసుకోవాలని తేల్చి చెప్పారు.సమావేశంలో వైకాపా నేతలు నక్కా శ్రీ నగేష్, మార్తి నాగేశ్వరరావు,గుల్లా ఏడుకొండలు, దాసి, వెంకటరావు,రేగుళ్ల బాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బలరామకృష్ణ పిలుపు మేరకు వరద బాధితులకు

# పింఛన్ డబ్బులను సాయంగా అందించిన వృద్ధులు





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పిలుపు ప్రజలనే కాదు వృద్ధులను కదిలేలా చేస్తోంది. విజయవాడ వరద బాధితులకు తన వంతు సాయంగా 25 లక్షల రూపాయలను అందించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ సమాజ సేవలో తన నియోజ కవర్గ ప్రజలను భాగస్వాములను చేస్తున్నారు. వరద బాధితులకు మంచి మనసుతో తోచినంత సాయం అందించాలని ఇటీవల ఆయన పిలుపునిచ్చారు. ఈ పిలుపు చక్కగా పనిచేసింది. అనేక మంది విజయవాడ వరద బాధితులకు విరాళాల రూపంలో సాయాన్ని అందించారు. సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వృద్ధులైన ఈడిపి గంటి వెం కట్రావు, అయినపూడి ధర్మరాజు లు తమ పింఛన్ డబ్బులను విజయవాడ వరద బాధితులకు సహాయంగా అందించారు.చెరొక వెయ్యి రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు అందించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరికి పెన్షన్ డబ్బులను అందించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ తమ పింఛన్ డబ్బులను వరద బాధితులకు అందించడం గొప్ప విషయం అన్నారు. మానవత దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు.

### సీతానగరం మండలంలో

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల, బొడ్డు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం, ఇనగంటివారిపేట,రామ చంద్రపురం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప- ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో చేసిన మంచి కార్యక్రమాలన్నీ రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వివరించారు, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శిబొడ్డు వెంకట రమణ, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 100 రోజులలో సాధించిన విజయాలను ప్రతి నాయ కుడు సచి వాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు వివరించాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసంనా వంతు కమిటి కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం సీతానగరం లోను, రామ చంద్ర పురంలోను పర్యావ రణాన్ని పరిరక్షించడానికి బత్తుల బలరా మకృష్ణ, బొడ్డు వెంకట రమణ చౌదరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో ఎన్డీయే కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సి పి ఐ (మావోయిస్టు) 20వ వార్షికోత్సవాలను డివిజన్ వ్యాప్తంగా విప్లవ ఉత్సాహంతో జరుపుకోండి

### కార్యదర్శి వెంకటేష్

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జే యం డబ్ల్యు పి సీపీఐ (మావోయిస్టు) 20వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు డివిజన్ వ్యాప్తంగా విప్లవోత్సంతో జరుపుకోండని కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో నడుస్తున్న ఆపరేషన్ కగార్ దాడిని ఓడించండని. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడి సెప్టెంబర్ 2024 వరకు 20 సంవత్స రాలు కావస్తున్నది . ఈ రెండు దశాబ్దాల కాలంలో శత్రువు తలపెడుతున్న క్రూరమైన దాడులలో కష్ట, నష్టాలకు ఎదుర్కొని పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో విజయాలు సాధించారు.ఈ దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజా యుద్ధ రంగంలో వీరోచితంగా పోరా డుతున్న పి ఎల్ జి ఎ కమాండర్ లకు, పార్టీ శ్రేణులకు, యోధులకు, జైల్లో మొక్కవోని దీక్షతో పోరాడుతున్న సహచ రులకు, విప్లవ ప్రజానీకానికి, ప్రజాస్వామికవాదులకు, ప్రగతి శీలురకు డివిజన్ కమిటీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)20 వ స్థాపనా దినోత్సవాన్ని సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు గ్రామా ల్లో, పట్టణాల్లో, వీదుల్లో ప్రజా మీటింగ్ లు, పాటలు, నాటికలు,నృత్యాల ద్వారా ప్రజలను చైతన్య పరుచండి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమయి పోరాడుతూ పార్టీని, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం. ఈ రెండు దశాబ్దాలలో తెలంగాణా లో మావోయిస్టు పార్టీ శత్రువు యొక్క క్రరమైన అణిచివేతను ఎదుర్కొంటూ తీవ్రమైన నష్టాలను చవిచూస్తూ మన లక్ష్యాన్ని చేరుకోవడానికి రాజకీయ ఉద్యమాలు చేపట్టిఅహర్నిశలు కృషి చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులతో చేసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూ ఉద్యమాలు చేపట్టింది.ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను చేపట్టింది.పౌరహక్కుల హననానికి,రాజ్యం హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలను చేసింది.కార్పోరేట్ల అనుకూల ప్రాజెక్టులు, మైనింగ్ లు హరిత హారం, అభయారణ్యం,పోడు భూముల జప్తుకు, ఆదివాసీల స్వయం ప్రతిపత్తి కోసం ప్రజా ఉద్యమాలకు ,కార్మిల,రైతులు, నిరుద్యోగుల, విద్యార్థుల, మహిళల సమస్య కు నాయకత్వం వహించింది. కాంగ్రెస్ పార్టీమావోయిస్టు పార్టీని ,విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఎల్ ఐ సి వ్యూహాన్ని ఒక పథకం ప్రకారం అమలు చేస్తూనే గ్రీన్ హంట్ దాడులను కొనసాగించింది.బిజెపి 2047 వరకు బ్రాహ్మణీయ హిందుత్వ రాజ్యాన్ని నిర్మించే లక్ష్యంతో,సమాదాన్, సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకం ఆపరేషన్ కగార్ పేరుతో వేలాది అర్థ సైనిక బలగాలను దించి దాడులను చేసింది.ఈ రెండు దశా బ్దాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన దాడుల్లో చాలా మందిని హత్య చేసింది.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కగార్ దాడిలో కా.సాగర్, కా. మణిరాం, కా..లక్ష్మన్, కా.విజేందర్ ను పొట్టన పెట్టుకున్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , బొడ్డు వెంకటరమణ చౌదరి




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ఇనుగంటి వారి పేట రామచంద్రపురం గ్రామ ములలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం అనంతరం సీతానగరంలోనూ రామచంద్రపురం లోను స్వచ్ఛత సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పర్యావ రణాన్ని రక్షించడానికి రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం తెదేపా ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కొబ్బరి మొక్కలు నాటారు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం తుమ్మల పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ వడ్డి సుభాషిణి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గా సర్పంచ్ వడ్డి సుభాషిణి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు.అనంతరం స్వచ్ఛ తా హి సేవా 2024 కార్యక్రమం లొ భాగంగా గ్రామస్తులు, ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డి సుభాషిణి,తుమ్మలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డి ఎలీషారాజు, సెక్రటరీ,సచివాలయం ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ ని అపవిత్రం చేయడం దారుణం

### జిల్లా బి జె పి అధ్యక్షుడు యాళ్ల



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** తిరుమల తిరుపతి లడ్డూ తయారీ కోసం నెయ్యి కాకుండా.. జంతు నూనె వాడినట్లు నిర్ధారణ అయింది అని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తులు ఎంత మంత్రముగ్దులు అవుతారో.. శ్రీవారి ప్ర సాదం లడ్డూను స్వీకరించి అంతే అనుభూతిని పొందుతారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న సమాచారం భక్తులను తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. గత వైసిపి ప్రభుత్వం తిరుమల లడ్డూను అపవిత్రం చేసిందంటూ సంచలన కామెంట్స్ చేశారు బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు . లడ్డూ తయారీకి నాసిరకమైన సరుకులు వాడారన్నారు. నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్‌ను వాడినట్టు తెలిసిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వచ్ఛమైన నెయ్యిని తెప్పించి.. లడ్డూ ప్రసాదం కోసం వాడుతున్నట్లు చెప్పారు.గతంలో సరఫరా అయిన నెయ్యిలో నాణ్యత లేదని తేల్చింది సురేందర్ రెడ్డి కమిటీ. నాణ్యతలేని నెయ్యి వల్లే లడ్డూలపై భక్తులు ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. నాణ్యతలేని నెయ్యిని సరఫరా చేసినవారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచేందుకు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని నెయ్యి కొనుగోలుకు టీటీడీ ఒప్పందం చేసుకుంది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ గతంలో 20 ఏళ్ల పాటు టీటీడీకి నెయ్యిని సరఫరా చేసింది.నిత్యం తిరుమలలో భక్తులకు దాదాపు మూడున్నర లక్షల లడ్డూలను ప్రసాదంగా జారీ చేస్తుంది టీటీడీ. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నామంది. అన్న ప్రసాదాల తయారీలోనూ నాణ్యమైన నెయ్యిని వినియోగిస్తామని ప్రకటించింది. అయితే గతంలో జంతువుల కొవ్వును లడ్డూ తయారీకి వినియోగించారన్న ఆరోపణలు భక్తుల బుర్రను గిర్రున తిప్పుతున్నాయి. స్వామివారి ప్రసాదంలో యానిమల్ ఫాట్ కలవడం చిన్నవిషయం కాదం టున్నారు భక్తులు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి.. బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక వరదల నేపథ్యంలో 350 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చిందని.. ఇదొక చరిత్ర అన్నారు చంద్రబాబు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి ఒప్పుకుంటే.. ఎన్డీఏ ఎమ్మెల్యేలు అందరం ఒక నెల జీతం సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇద్దామని కోరారు సీఎం చంద్రబాబు. ప్రపంచం అంతా స్పందించిదని.. మనం కూడా కూడా స్పందిస్తే హుందాగా ఉంటు ందన్నారు సీఎం. చంద్రబాబు నాయుడు. తిరుమల శ్రీవారి లడ్డూ నే అపవిత్రం చేసిన దుష్ట చతుష్టయం జగన్, సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి,లు గత ఐదేళ్లుగా నేతికి బదులు జంతువుల వ్యర్థాలను వాడారని కూటమి ప్రభుత్వం రుజువు చేసింది. బీఫ్ టాలో అనేది గొడ్డు మాంసం లేదా మటన్ సూట్ యొక్క రెండర్ రూపం, ప్రధానంగా ట్రైగ్లిజరైడ్స్‌తో తయారు చేయబడింది. పరిశ్రమలో, టాలో అనేది గొడ్డు మాంసం లేదా మటన్ సూట్‌గా ఖచ్చితంగా నిర్వచిం చబడలేదు. ఈ సందర్భంలో, టాలో అనేది జంతువుల కొవ్వు, ఇది దాని ద్రవీభవన స్థానంతో సహా నిర్దిష్ట సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

పామ్ కెర్నల్ ఆయిల్ (ఎలాయిస్ గినెన్సిస్) పామ్ కెర్నలు పామాయిల్ ఉత్పత్తి యొక్క సహ ఉత్పత్తి , మరియు తాటి పండు కాకుండా, గింజలను ఎండబెట్టిన తర్వాత నిల్వ చేయవచ్చు. అంటే తోటల వద్ద లేదా సమీపంలో పామాయిల్ ఉత్పత్తి చేయబడాలి మరియు పామ్ కెర్నల్ ఆయిల్ ఉత్పత్తిని కేంద్రీకృతం చేయవచ్చు. పత్తిగింజల నూనె పత్తి గింజల నుండి తీయు శాకఖాద్యతైలం పత్తిని ప్రధానంగా దూది కై సాగు చెయ్యడం మొదలైనప్పటికి, ప్రస్తుతం పత్తిగింజల నూనెకు కూడా ప్రాధాన్యం పెరిగింది. భారతదేశంలో ప్రత్తిగింజల నుండి నూనెను ఉత్పత్తి చెయ్యడం క్రమంగా పెరుగుచున్నది. ఫిష్ ఆయిల్ అనేది జిడ్డుగల చేపల కణజాలం నుండి తీసుకోబడిన నూనె . పైవన్నీ శ్రీవారి లడ్డూ లో గత ఐదేళ్లుగా వాడారు.

వారిని వెంటనే శిక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు

## జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వితరణ




**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో వేంచేసి యున్న విఘ్ను శ్వరుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిమిత్తం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ మేరకు ట్రస్ట్ సభ్యులు శు క్రవారం మండపం వద్ద బియ్యం నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ అందరి దైవం ఒకటేనని, అం దరూ సుఖశాంతులతో ఉండాలని, శాంతి భద్రతలను కాపాడుకోవాలని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని, అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డా.జమాల్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్.జి. ఎఫ్ అండర్ 19కు ది అమలాపురం జూనియర్ కళాశాల విద్యార్ధిని ఎంపిక



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అండర్ 19 కుమిటే విభాగం లో రాష్ట్ర స్థాయి పోటీలకు ది అమలాపురం జూనియర్ కళాశాల విద్యార్ధిని వేద సంహిత ఎంపిక అయింది. రామచంద్రపురంలో జరిగిన ఎంపికలో వేద సంహిత జిల్లా స్థాయిలో కుమిటే విభాగం లో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో ఆడుటకు సిద్ధమైన విద్యార్ధిని కు నేడు కళాశాల లో జరిగిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లు రాంబాబు, నాయుడు, కిరణ్, సతీష్ లు సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మద్దు సూరిబాబు సత్కరించిన ఫేమస్ ప్రసాద్, సుగుణ మరెళ్లె



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కోలమూరు గ్రామంలో సూర్య ప్రొడక్షన్స్ అధినేత మద్దు సూరిబాబు నూతనంగా ప్రారంభించిన సూర్య ప్రొడక్షన్ ఫిల్మ్ స్టూడియో ప్రారంభోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫేమస్ ఫిలిమ్స్ యూట్యూబ్ ఛానల్ తరుపున ఫేమస్ ప్రసాద్,సుగుణ మరెళ్ల సూరిబాబుని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఫేమస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ స్టూడియో ద్వారా షార్ట్ ఫిల్మ్ మేకర్స్ అందరికి గొప్ప అవకాశం కల్పించిన సూరిబాబు ని అభినందించారు.

## 22న వెలమ సంఘీయులచే చెరుకూరిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి సన్మానం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వెలమ సంఘీయుల ఆధ్వర్యాన ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు జె ఎన్ రోడ్డులోని చెరుకూరి కళ్యాణ మండపంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కి సన్మానం ఏర్పాటుచేశారు.వెలమ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు అల్లు బాబి, అధ్యక్షులు కిలపర్తి శ్రీనివాసు, వెలమ యువత సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లి దుర్గాప్రసాద్, వెలమ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎనిమిరెడ్డి సత్యనారాయణ వెల్లడించారు. స్థానిక స్టేడియం రోడ్డులోని అల్యూమినియం అసోసియేషన్ హాలులో శుక్రవారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వెలమ సంఘీయులు పెద్దఎత్తున విచ్చేయాలని కోరారు. ఈసందర్భంగా అల్లు బాబి మాట్లాడుతూ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ మేయర్ గా, ఆదిరెడ్డి అప్పారావు ఎమ్మెల్సీగా , ఆదిరెడ్డి భవాని ఎమ్మెల్యేగా చేసారని, ఇప్పుడు ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించారని గుర్తుచేశారు. ఒకే కుటుంబం నుంచి నలుగురు వ్యక్తులు కీలక పదవులు చేపట్టడం సామాన్య విషయం కాదన్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో ముందుండడం వలన ప్రజాదరణతో ఈ అరుదైన గుర్తింపు , గౌరవం ఆదిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు. అలాగే వెలమ సంఘీయులు తమను తాము గౌరవించుకుంటూ, అన్ని కులాలను, వర్గాలను గౌరవిస్తూ, అందరితో సఖ్యతగా ఉంటారని ఆయన చెప్పారు. అందుకే చల్లా శంకరరావు ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల్లో , కోళ్ల బాబు ఇన్నీసుపేట బ్యాంకు ఎన్నికల్లో గెలిచారని అల్లు బాబి చెప్పారు. వెలమ సంఘీయులు అందరితో సఖ్యతగా ఉండడం వలన ప్రజల ఆదరణ చూరగొంటున్నారని ఆయన చెప్పారు. కిలపర్తి శ్రీనివాసు మాట్లాడుతూ 71వేల పైచిలుకు మెజార్టీతో అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని ఘనంగా సన్మానించాలని నిర్ణయించామన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో గెలిచిన చల్లా శంకరరావు, కోళ్ల బాబు లను కూడా సన్మానిస్తామన్నారు. ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి సంఘీయులను ఆహ్వానించామని, ఐదువేలమంది వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. సన్మాన కార్యక్రమం తర్వాత భోజన ఏర్పాట్లు కూడా చేస్తున్నామని ఆయన తెలిపారు. కొల్లి బుజ్జి మాట్లాడుతూ వెలమ యువత సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడైన ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అందుకే ఈ సన్మానం తలపెట్టామని తెలిపారు. ఎనిమిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఆదిరెడ్డి వాసు అఖండ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో సంఘీయులంతా కల్సి ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టమంన్నారు. సంఘీయులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వెలమ సంక్షేమ సంఘం కార్యదర్శి సప్పా వెంకటరమణ, బండారు మధు, యువత కార్యదర్శి చల్లా బాలమురళి, చల్లా కేశవ్, నర్సీపల్లి హారిక తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## స్టూడియో ఏర్పాటుతో కళాకారులకు ప్రోత్సాహం,

# కళా నైపుణ్యతతో అభివృద్ధి

### కళాకారులను ప్రోత్సహించేందుకే స్టూడియో ఏర్పాటు చేస్తాం

### సూర్య ప్రొడక్షన్స్ కామెడీ కింగ్స్ స్టూడియో ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభం





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతిభ ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక కళాకారులు మరుగున పడిపోతున్నారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.రాజమహేంద్రవరం రూరల్ కోలమూరు గ్రామంలో టిక్ టాక్ స్టార్ సూరిబాబు ఆధ్వర్యంలో సూర్యా ప్రొడక్షన్స్ కామెడీ కింగ్స్ సినిమా స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ప్రతిభ ఉన్న కళాకారులు ఎందరో ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.రాజమహేంద్రవరంలో మొట్టమొదటిగా నిడమర్తి సూర్యనారాయణ దుర్గ సినీ స్టూడియో ప్రారంభించారని తెలిపారు

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో

# సమైక్యతా భావం



**శంఖవరం, విశ్వంవాయిస్ వాయిస్ :** పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం ఎ.కె. మల్లవరం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో సమరసత సేవా ఫౌండేషన్, ప్రజల ఆర్థిక సహకారంతో నిర్మించిన రామాలయం, విఘ్నేశ్వర ఆలయాల వద్ద గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 11:30 గంటలకు మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ ఆలయాల అభివృద్ధి సంఘాల ఆహ్వానం మేరకు కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ముందుగా రామాలయం శ్రీరాముని, విఘ్నేశ్వరుని దర్శనం చేసుకుని, పూజల్లో పాల్గొన్నారు. ఈ మహా అన్నదానంలో భాగస్వామియై భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గణేష్ మహోత్సవాలు అనగా కుల మతాలకు అతీతంగా ప్రతీ చోటా ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తి, శ్రద్ధలతో నిర్వహించి గణేష్ మహరాజ్ కృపకు పాత్రులు అవుతారు అన్నారు. వినాయక చతుర్థిని నిర్వహించి సకల విగ్నాలనూ ముందుగానే తొలగించు కునేందుకు భక్తులు పూజలు నిర్వహిస్తారు అన్నారు. వివిధ సందర్భాల్లో ఆయా మతాల సంప్రదాయాల అనుసారం గ్రామ ప్రజలు అందరూ కలిసి సామూహికంగా ఇటువంటి ఉత్సవాలను నిర్వహించడం దైవంపై భక్తుల ప్రీతికి నిదర్శనం కాగా దీని వల్ల సమాజంలో వివిధ ప్రజా సమూహాల మధ్య సమైక్యతా భావం పెంపొందు తుందని జ్యోతుల శ్రీనివాసు వివరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి జ్యోతుల శ్రీనివాసు తన వంతు విరాళంగా రూ. 2000 లను ఆలయ అభివృద్ధి సంఘానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకె.మల్లవరం గ్రామ పెద్దలు పాలపర్తి అన్నవరం, పాలపర్తి చలమయ్య, పాలపర్తి సీతారామ చంద్రరావు, సుంకర ఏడుకొండలు, వింజారపు వెంకటా చలం, వింజారపు అశోక్, తటవర్తి చక్రరావు, కొసిరెడ్డి సురేష్, పోసిన దోరబాబు, బోడపాటి నూకరాజు, ఆలపాటి గౌతం, జల్లా వెంకటేష్, ద్రోణం నూకరాజు, కుంచే రామచంద్రరావు, ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ఒక ప్రకటనను విడుదల చేసింది.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం సెప్టెంబర్ 20 శుక్రవారం షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ, పోలీస్ న్యాయవ్యవస్థలు కృషి చేయాలని స్థానిక పార్ల మెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ సూచిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగకుం డా చూడాల్సిన బాధ్యత చట్టాల పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్దేశిత సమయం 60 రోజులలో చార్జి సీట్లు దాఖలు చేయాలని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులలో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగ కుండా జాగ్రత్తలు వహిం చాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయా లన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరిగినప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవే రుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గతంలో జరిగిన కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను, ఈ త్రైమాస కాలంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనం దరావు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్, చార్జిసీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాల నివేదికలను ఇకపై నియోజకవర్గాల వారీగా రూపొందించి ముందుగా సంబంధిత ఎమ్మెల్యేలకు తెలియజేయాలని తదుపరి ఆ యొక్క కేసుల పట్ల వివరాలు తమకు కూడా తెలిసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విష యం లో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమ లు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్యమైన పౌర జీవనాన్ని పెంపొందిం చేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందు కు ఈ చట్టం రూపొందిం చబడిందన్నారు.

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల విచారణ వేగ వంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్ట పరిహారాలను అందించా లన్నారు. దోషులకు తప్పనిసరిగా శిక్ష పడా లని, అలాగే ప్రేరేపిత కేసులతో చట్టం దురు పయోగం కాకుండా చూడాలన్నారు. లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అదే స్ఫూర్తితో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజనక రమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సమీక్షలతో ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కేసుల పరిశోధన విచారణ ప్రగతి, విచార ణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ జీవనోపాదులు మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు డివిజన్ల వారీగా కేసు నెంబర్ల వారీగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జిషీట్ నమోదు నష్టపరిహారాలు చెల్లింపు, కేసు స్థితిగ తులు న్యాయస్థానాలలో పురోగతి అంశాలపై సమీక్షించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ వి ఆర్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వ ర్లు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి జ్యోతిలక్ష్మి దేవి, ఆర్డీవో లు జి కేశవ ర్ధన్ రెడ్డి, ఎస్ సుధా సాగర్, జె వి వి సత్యనా రాయణ, డీఎస్పీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 29న పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు సామాజిక సేవారంగంలో ఈనెల 29న గౌరవ డాక్టరేట్ ఇస్తున్నారు. హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంట లోని తెలంగాణ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి అకాడమీ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డును అందిస్తున్నట్లు ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అకాడమీ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.గత 10 సంవత్సరాలుగా పలు సంస్థలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి ఎన్జీవో సంస్థను స్థాపించి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ, సామాజిక సేవే తన జీవిత ఆసియమని సమాజ సేవ కోసం నిత్యం ఎన్నో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే ఒక మంచి ఆశయంతో అనేక సేవలు అందిస్తున్నారు రక్తదానం అంటే ప్రాణదానమని నలుగురికి తెలియజేస్తూ అనేకమంది యువతలో చైతన్యం కలిగిస్తూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్త దానం చేస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతూ రక్తదాతగా ప్రాణదాతగా ఆపదలో ఆపద్బాంధవుడుగా నిలిచారు... ఒక పక్క సమాజంలో జరిగే అన్యాయాలు నిలదీస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ గ్రామీణ వైద్యులుగా సేవలందిస్తూ అవసరమైన చోట ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు వికలాంగు ఆశ్రమాలలో రోడ్ సైడ్ బి క్షాటకులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చలికాలంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లో పంచిపెట్టడం మండు వేసవిలో చలివేంద్ర కార్యక్రమాలు నిర్వహించడం కరోనా కష్ట కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది అనాథలకు ఆకలి తీర్చే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అనేకమందికి ఆరోగ్య రిత్య అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆకలితోవున్న పేద ప్రజలకు బియ్యము నిత్యవసర సరుకులు ఏర్పాటు చేశారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పలు రంగాల్లో రాణిస్తున్నందుకు విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ఇస్తున్నట్లు ఆకుల రమేష్ తెలిపారు.డాక్టరేట్ అవార్డుకు సంబంధించిన కన్ఫర్మేషన్ పత్రాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కార్యాలయంలో సంస్థ నిర్వాహకులు అకుల రమేష్ ప్రధాన కార్యదర్శి ఇమ్మిడిశెట్టి రవీందర్ ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డు ఎంపికైనందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

## శ్రీ గౌతమి లైబ్రేరిలో బివిపి క్విజ్ పోటీలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక శ్రీగౌతమి ప్రాంతీయ గ్రంథాలయంలో భారత్ వికాస్ పరిషత్(బివిపి) రాజమహేంద్రవరం, గోదావరి, టంగుటూరి శాఖల ఆధ్వర్యాన భారత్ కో జానో క్విజ్ పోటీలు జరిగాయి.ముఖ్య అతిధుల జ్యోతి ప్రజ్వలన,వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైన ఈ పోటీలను ఉదయం జూనియర్స్‌కి, మధ్యాహ్నం సీనియర్స్ కి నిర్వహించారు.బివిపి సౌత్ రీజియన్ జనరల్ సెక్రటరీ డి పురుషోత్తమ శాస్త్రి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ జిబివి సుబ్రహ్మణ్యం,స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ టి సాయికృష్ణ,రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పివిఎస్ కృష్ణారావు,రీజనల్ సెక్రటరీ (సేవ) బి అనురాధ,జయప్రద తదితరులు ప్రసంగాలు చేసారు. జూనియర్స్ విభాగంలో 24పాఠశాలలు పాల్గొనగా, శ్రీ సద్గురు విద్యాలయం, సత్యసాయి గురుకులం, రవీంద్ర విద్యానికేతన్, విజేతగా నిల్చాయి. సీనియర్స్ విభాగంలో 27పాఠశాలలు పాల్గొనగా శ్రీ సద్గురు విద్యాలయం, ప్రగతి హైస్కూలు, సత్యసాయి గురుకులం విజేతగా నిల్చాయి. విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ విద్యాసంస్థల విద్యార్థులు ఈనెల 29న అనకాపల్లిలో జరిగే ప్రాంత పోటీలకు హాజరవుతారు. రాజమహేంద్రవరం బ్రాంచి ప్రెసిడెంట్ కెవివిఎస్ అవధాని వందన సమర్పణ చేసారు. గోదావరిశాఖ అధ్యక్షురాలు బి. రత్నాంబ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.


## రాష్ట్రస్థాయి సపక్ తక్ర పోటీలలో
# విజేతలకు నగదు పురస్కారాలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండలం ఇసుక పూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నామాడి జోత్స్న, కన్నేడి పూర్ణ లక్ష్మీ ప్రసన్న రాష్ట్రస్థాయి సపక్ తక్ర పోటీలకు ఎంపికైన ట్లు పిడి బోలా చిరంజీవి ఒక ప్రకటనలో శుక్రవారం విలేకరులకు తెలిపారు. కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారని అన్నారు . వచ్చేనెల అక్టోబర్ నెలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పిడి చిరంజీవి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరదాని లక్ష్మి వరప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ పళ్ళ స్వామినాయుడు, గ్రామ సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, పళ్ళ దుర్గారావు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు 1500, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్ 1000, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు 3000, పళ్ళ దుర్గారావు 500, విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

## సరోజ వృద్ధాశ్రమంలో
# ఘనంగా హైమావతి పుట్టినరోజు వేడుకలు

**- వృద్ధులకు పండ్లు పంపిణి చేసిన హైమావతి**



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలం పట్టణానికి చెందిన కదారి హైమావతి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక సరోజ వృద్ధాశ్రమంలో హైమావతి వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణి చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని తన పుట్టినరోజు వేడుకలను వృద్ధులు, వికలాంగుల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. తోటివారి పట్ల ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరోజ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజ, పోతుగుంట్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన
# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**ఏలేశ్వరం. విశ్వం వాయిస్ న్యూస్:** పేదలకు పట్టెడం అన్నం పెట్టేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్ ప్రారంభించారని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంనగర్ పంచాయతీ పరిధిలో మార్కెట్లో గల అన్న క్యాంటీన్ను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలను విస్మరించారని 9 ఏళ్ల పాటు నిర్విరామంగా కొనసాగిన అన్న క్యాంటీన్లు వైకాపా ప్రభుత్వంలో మరుగున పడ్డాయి అన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు డొక్కా సీతమ్మ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయ సాధన కోసం పేదలంతా అన్న క్యాంటీన్ సద్విని యోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతలంతా కలిసి అన్న క్యాంటీన్లో లోభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వరుపుల తమ్మయ్య బాబు, మూ ది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి కౌన్సిలర్లు, వి ఎస్ ఎన్ రాజు, బెల్లాని శ్రీను, సామంతుల గోపి, కోరాడ కృష్ణ, నగర పంచాయతీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు మరణంపై త్రిసభ్య కమిటీ విచారణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగిన శిశు మరణంపై త్రీ సభ్య కమిటీ గురువారం విచారణ జరిపింది. కమిటీ సభ్యులు డా. హేమంతి, డా. మోహన్ చంద్ర,డా. అనాల కుమార్ పాల్గొని బాధితుల నుండి వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లి బిడ్డల వార్డులో ఈనెల 4వ తేదీన ఉదయం ఆల్కాట్ తోట కు చెందిన వాసవి దుర్గ రత్నం,దత్త సాయి నిండు గర్భిణీని ఆసుపత్రిలో ప్రసవం నిమిత్తం చేర్చామని.. అయితే సాయంత్రం వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆ గర్భిణీకి తీవ్ర రక్తస్రావం జరిగిందన్నారు. తల్లిదండ్రులుగా తాము ఈ విషయాన్ని వైద్యులు దృష్టికి తీసుకువెళ్లగా వారు ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకు పోయి సర్జరీ చేశారన్నారు. పుట్టిన బాబు చనిపోయారు అని చెప్పడంతో తాము కన్నీరు మున్నీరయ్యామని విచారణ కమిటీ ముందు విలపించారు. వైద్యులు కాలయాపన చేయకుండా ఆపరేషన్ త్వరగా చేసి ఉంటే బాబు బ్రతికి ఉండే వాడని చెప్పారు. ఉదయం 10:30 గంటలకు చేరిన గర్భిణీ కి 2.30 కి ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ధారించారని అయితే సాయంత్రం 6.10 వరకు ఆపరేషన్ జరగలేదు అన్నారు. వైద్యులు అలసత్వం కారణం గానే తల్లికి తీరని అన్యాయం జరిగిందని వివరించారు. దీనిపై విచారణ చేపట్టిన కమిటీ సమావేశంలో బాదితులు తమకు ఆన్యాయం జరిగిందని వాపోయారు. డా. హేమంతి బాధితులతో మాట్లాడుతూ ఇది వైద్యుల కావాలని ఎవరు ఇలా చేయరని, వైద్యం త్వరగా అందించారనీ చెప్పారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని కమిటీ సభ్యులు బాధితులకు తెలిపారు. కాగా ఇటీవల తమకు ఆన్యాయం జరిగిందని గర్భిణి వాసవి దత్త సాయి తరఫున వారి తల్లిదండ్రులు ఈశ్వరరావు, కవిత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్య ప్రభకు,అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కూడా వినతి పత్రాలు అందజేశారు.

# సంక్షోభంలో సంక్షేమం చేపట్టాం : ఎంఎల్ఏ ఆనందరావు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షోభంలోను సంక్షేమం సాధించి వందరోజులలోనే అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానాలన్ని అమలు చేసి ప్రజల మన్నలను పొందిన మంచి ప్రభుత్వం అని అమలాపురం ఎం ఎల్ ఏ అయితాబత్తుల ఆనంద రావు అన్నారు. ఉప్పలగుప్తంలో మధుర ప్రతాప్ గృహం వద్ద కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వందరోజుల పండుగ కార్య క్రమంలో ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి సంక్షోభాన్ని ఎదురీడి ప్రజలకవసరమైన పనులను వందరోజులలో చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వందరోజులలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రణాళికను వివరించారు. త్వరలో పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఆర్బన్ ఏరియాలో రెండుసెంట్లు స్థలాలు ఇవ్వడం జరుగుతుందని గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. వందరోజుల



అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు అంద జేసారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మి నారాయణ పెచ్చెట్టి చంద్రమౌళి మెట్ల రమణబాబు, సర్పంచ్ కడిమి చిన్నవరాజు పెయ్యల దుర్గారావు, మధుర సత్య నారాయణ ఆకుల సూర్యనారాయణమూర్తి, రవణం మధు అరిగెల ముసలయ్య రాజులపూడి భీముడు అధికారులు ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు, జీవన విధానం ఆచరణాత్మకం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా , టూ టౌన్ సిఐ రమేష్**
**- జమాత్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో శాంతి ర్యాలీ**

**భద్రాద్రికొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అహలేస్తున్నతుల్ జమాత్ కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలో శాంతి ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ . సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలు, భిన్న సంస్కృతుల నిలయం కొత్తగూడెం అన్నారు. కొత్తగూడెంలో 16 రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారని గుర్తు చేశారు. అన్ని పండుగలు అందరం కలసిమెలసి నిర్వహించుకుంటామని, ముందు ముందు ఇదే సంస్కృతీ కొనసాగించాలని ఆకాంక్షించారు. మొహమ్మద్ ప్రవక్త తన జీవన కాలంలో శత్రువులను క్షమించేవారని, విశాల హృదయంతో ఉండేవారన్నారు. ఆయన బోధనలు జీవన విధానం ఆచరణాత్మకం అన్నారు. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అందరికి ఆదర్శప్రాయం అన్నారు.




కొత్తగూడెంలో చక్కటి వాతావరణం ఉంటుందన్నారు. కొత్తగూడెంలో గణేష్ ఉత్సవాలు, ముస్లిం పండుగల్లో అందరు కలసి చేసుకుంటారని అన్నారు. ఇక్కడ అంత కలసిమెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నారని ఈ సంస్కృతిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు నయీం ఖురేషి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుస్సేన్, జిల్లా ఏఎస్జే అధ్యక్షులు కరీం సహబ్, సీపీఐ నాయకులు సింగిరాల రమేష్ , జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫహీం, ఖయుమ్, మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి అంకుష్, అసద్, యాకూబ్, మహమ్మద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు
# ఇంటింటికీ పంచిన ఎన్డీయే నాయకులు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు గ్రామంలో శుక్రవారం నాడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ఎన్డీయే నేతలు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ కరపత్రాలు పంచడం తో పాటు...ప్రతి ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం అనే స్టికర్ అంటించడం జరగింది.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల స్పెషల్ ఆఫీసర్ అంబేద్కర్, చింతూరు తహసిల్దార్ చిరంజీవి, ఎంపిడివో రవికుమార్, చింతూరు కార్యదర్శి ప్రసాద్,విఆర్ఓ రామ చంద్రరావు, కూటమి నాయకులు టీడీపీ మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, బీజేపీ అధ్యక్షడు మండల అధ్యక్షుడు డి.వీ. ఎస్.రమణరెడ్డి(చిట్టిబాబు), జనసేనా మండల అధ్యక్షుడు మడవి రాజు నాయకులు ఆసీఫ్, సాల్మన్ రాజు, రామరావు, నరసింహరావు, శంకర్, నూకచారి, సతీష్, ప్రదీప్ సచివలయం సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## పాలకులకు ముందు చూపులేకనే
# పెరిగిన నిత్యావసర ధరలు

**- భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు)**



**భద్రాద్రికొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రంలో పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్లనే పేద మధ్యతరగతి ప్రజలు మూడు పూటలా కడుపునిండా తినే పరిస్థితి లేకుండా పోయిందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ ఆరోపించారు. మహిళా సమాఖ్య పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. పాలకులకు ముందు చూపు లేకపోవడంతో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విచ్చలవిడిగా నిత్యవసర వస్తువులపై , పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై ధరలు పెంచుతూ సామాన్యులు మోయలేని భారం మోపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని సాకుతో విచ్చలవిడిగా ధరలను పెంచుతూ అదే అంతర్జాతీయ స్థాయిలో కూడా ధరలు తగ్గినప్పుడు ధరలు తగ్గించకుండా సామాన్యులను దోచుకుంటున్నారని అన్నారు. పెరిగిన టమాటా కూరగాయలు గ్యాస్ వంటనూనెలు ఇతర నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించే ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధరలు తగ్గేంత వరకు పోరాటాలు. ఉధృతం చేస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూడలి సంఘమిత్ర, కమటం ఈశ్వరమ్మ, అనసూర్యమ్మ, త్రివేణి, కామిశెట్టి అప్పలమ్మ, మోతే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని అవార్డుతో
# రవీంద్రనాథ్ గిరికి సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వీయ లోపాలను గుర్తించి,తనకు తగ్గ పాత్రలు ఎంచుకుని మహానటుడిగా స్వయంకృషితో ఎదిగిన అక్కినేని నాగేశ్వర రావుని అభిమానులే కాకుండా అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సూచించారు. అక్కినేని అభిమాన సంఘం ఆధ్వర్యాన అడబాల మరిడయ్య తదితరుల సారధ్యంలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని జిత్ మోహన్ మిత్ర కళావేదికపై నిర్వహించారు. శ్రీపాద జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగ విశాఖకు చెందిన రచయిత, గాయకుడు, నటుడు రవీంద్రనాథ్ గిరిని అక్కినేని అవార్డుతో ముఖ్య అతిధి గన్ని కృష్ణ తదితరులు సత్కరించారు. పివిఎస్ కృష్ణారావు, నిమ్మల పూడి గోవింద్, వి జగపతి, అడబాల మరిడయ్య, బి సీతా రామారావు, జల్లి శివప్రసాద్, సుక్కిరెడ్డి శ్రీనివాస రావు, డా గిరజాల సోమరాజు నాయుడు, ఏ ఎస్ ఆనంద్, వి జగపతి, పోస్టల్ ఎన్ ఎన్ వి ప్రసాద్ తదితరులు అభినందించారు. సత్కార గ్రహీత రవీంద్రనాథ్ గిరి మాట్లాడుతూ తన తల్లి అక్కినేని అభిమాని కావడంతో ఉగ్గుపాలతోనే అక్కినేని గురించి తెలుసుకునే అవకాశం లభించిందన్నారు.

**రామకృష్ణ అవార్డుతో ప్రసాద్కి సత్కారం**

అంతకుముందు జిత్ మోహన్ మిత్ర మ్యూజిక్ అకాడమీ4వ వార్షికోత్సవం సందర్భంగా సినీ గాయకుడు రామకృష్ణ వార్డుతో సీనియర్ సింగర్ డివిల్వి ప్రసాద్ ని జిత్ మోహన్ మిత్ర, పివిఎస్ కృష్ణారావు తదితరులు సత్కరించారు. గుంటూరు శ్రీనివాసరావు, వంక బాలకృష్ణ, మహేష్, సూర్య సిద్ధాంతి, ఎబి కృష్ణశర్మ,తదితరులు పాల్గొన్నారు.

# జిఒ 85కు వ్యతిరేకంగా పిహెచ్సి వైద్యుల నిరసన

**ఏలూరు సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** జిఒ నెం.85కు వ్యతిరేకంగా జిల్లాలోని పిహెచ్సి వైద్యులు ఎపి పిహెచ్సి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కోండ్రుపాడు పిహెచ్సి డాక్టర్ శ్రీ రమ్య మాట్లాడుతూ 30 శాతం ఉన్న ఇన్సర్వీస్ కోటాను 15 శాతం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు అవసరం లేదంటూ ఇచ్చిన జిఒ అటు వైద్యులకు, ఇటు సామాన్యులకు, గిరిజనులకు పెనుశాపంలా మారిందని డాక్టర్లు తెలిపారు. శాంతియుతంగా నిరసన కూడా తెలుపనీయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని వాపోయారు. కోవిడ్లో సైతం




ప్రాణాలకు తెగించి వైద్య సేవలం దించింది ప్రభుత్వ వైద్యులేనన్నారు. అలాంటి తమకు కనీస హక్కులు లేకుండా కాలరాయడం అత్యంత బాధాకరమన్నారు. తక్షణం ఆ జిఒను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్ర, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# శనివారపుపేట కాజ్వేపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి



**ఏలూరు సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. అదే లక్ష్యంతో సమయపాలనతో హామీల అమలుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏలూరు శనివారపుపేట కాజ్వే స్థానంలో బ్రిడ్జి నిర్మాణ కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారపుపేట కాజ్వే ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని ఆయన ఆర్అండ్బి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎంఎల్ఎకు ఆర్ అండ్బి, మున్సిపల్ అధికారులు మ్యాప్ ద్వారా ప్లాన్ను వివరించారు. అనంతరం ఎంఎల్ఎ బడేటి చంటి మాట్లాడుతూ హామీలు ఇవ్వడమే కాకుండా బాధ్యతగా వాటి అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనకు అభివందనం

- ఎటపాకలో " ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమం
- ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాల గూర్చి వివరింపు
- కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు , ప్రజా ప్రతినిధులు





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం వంద రోజుల పాలనలో " ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం " నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ పద్మావతి అధ్యక్షతన మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్, ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజానీకం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వంద రోజుల పాలన కార్యక్రమంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి, ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించారని తెలిపారు. పింఛన్లను ఒకేసారి 1000 పెంచి అవ్వాతాతలకు రూ.4 వేలు అందిస్తూ ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. వైసిపి గత ఐదేళ్ల పాలనలో ఎన్నో అవకతవకలకు పాల్పడిందన్నారు. పెట్టిన ఖర్చులకు లెక్కలు చూపలేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్ళించారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల భూములను లాక్కునేందుకు జగన్ పన్నిన కుట్రను చంద్రబాబు ఎదుర్కొని, ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. పేదలకు అన్నం దొరికేలా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారిని ఆకలి నుంచి రక్షించారన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఉద్యోగుల జీతాలను సమయానికి చెల్లించారని అన్నారు. విజయవాడలో వరదల సమయంలో పది రోజులు పాటు నిద్రాహారాలు మాని చంద్రబాబు చేసిన కృషి వల్ల సత్వరంగా సాధారణ స్థితి నెలకొన్నట్లు తెలిపారు. వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించిన చంద్రబాబుకు 100 రోజుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన చారిత్రాత్మకంగా నిలిచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు రాము, దాడి ప్రవీణ్, పాలడుగు నవీన్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, వార్డు మెంబర్ కరుణ, సచివాలయం సిబ్బంది యర్రయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్, మువ్వ సందీప్, అనుగోజు శ్రావణ్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్, గోడ పత్రికను ఆవిష్కరణ





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం మండలం చోడవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి శుభాష్ పాల్గొని ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్, గోడ పత్రికను ఆవిష్కరించారు. చోడవరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించామని, అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో మినీ మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం కూడా జాబ్ మేళా నిర్వహించి 100 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. నిరంతరం ప్రజల సేవలోనే ఉంటానని హామీ ఇచ్చారు. కొత్త పింఛన్ల మంజూరు విషయంలో ఆన్లైన్ వెబ్సైట్ ఇంకా ఓపెన్ అవ్వలేదని అందుబాటులోకి రాగానే పింఛన్ల మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల కృష్ణ గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలు ఉంచిన 1674 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ఇకమీదట కూడా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

## ఈ నెల 23 వరకు బయోమెట్రిక్ నమోదు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం స్థానిక రైతు సేవ కేంద్రంలో పంట నమోదు చేయించుకున్న రైతులు బయోమెట్రిక్ తీసుకోవడాన్ని పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాయవరం మండలంలో 14645 ఎకరాలలో వరి పంటను సాగు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 14319 ఎకరాలలో పంట నమోదు పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే 99 శాతం పంట నమోదు చేసిన 5489 రైతుల యొక్క బయోమెట్రిక్ (ఈకెవైసి)72 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు.పంట నమోదుకు మరియు బయోమెట్రిక్ తీసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 23 వరకు ఉందని, ఇంకా పంట నమోదు కాని రైతులు,అదే విధంగా బయోమెట్రిక్ వేయవలసిన రైతులు ఈ నెల 23వ తారీకు లోపల పూర్తి చేసుకోవాలని లేనిచో వారికి పండించిన పంటను మద్దతు ధర అమ్ముకోవడానికి కానీ, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టపరిహారం పంటల భీమా కోల్పోతారని,ఈ విషయాన్ని రైతులు గమనించి త్వరితగతనం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ

- అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ రూ.67,29,398
- రాజానగరం ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ దంపతులు రూ.25 లక్షలు





**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** వరదలతో అతలాకుతలమైన ప్రాంతాల పునరుద్ధరణ నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ద్వారా చెక్కులు అందించారు. శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ తరపున రూ.67,29,398 చెక్కును శ్రీ పవన్ కల్యాణ్ గారికి అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి.యువ షణ్ముఖ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ ఫరూక్ జాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ బి.శంకరరావు దొర తదితరులు పాల్గొన్నారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం అధ్యక్షులు చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ వడ్రాణమ్ మార్కండేయ బాబు పాల్గొన్నారు. రాజానగరం ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి శ్రీమతి వెంకట లక్ష్మి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇచ్చారు. అదే విధంగా నియోజకవర్గం నుంచి అందిన రూ.4.82 లక్షల విరాళం సహాయ నిధికి ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కులను శ్రీ పవన్ కల్యాణ్ గారికి అందచేశారు.

**గ్రామ పంచాయతీలకు నటుడు శ్రీ ఆది రూ.3 లక్షలు విరాళం**

యువ నటుడు శ్రీ ఆది గ్రామ పంచాయతీలకు రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కులను శ్రీ పవన్ కల్యాణ్ గారికి అందించారు. వరదల పీడిత గ్రామమైన ఎ.కె.మల్లవరం (పిఠాపురం నియోజకవర్గం) పంచాయతీకి రూ.లక్ష ఇవ్వాలని నిర్ణయించారు. మరో రూ.2 లక్షలు తన స్వగ్రామం పల్లామల్లి గ్రామ పంచాయతీ (ప్రకాశం జిల్లా)కి ఇచ్చారు. శ్రీ ఆది మాట్లాడుతూ "వరదలతో అతలాకుతలమైన పరిస్థితుల్లో రూ.6 కోట్లు విరాళం ఇచ్చి శ్రీ పవన్ కల్యాణ్ గారు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపారు. నేరుగా పంచాయతీలకు విరాళం ఇవ్వవచ్చని తెలిసి నా వంతుగా రూ.3 లక్షలు అందించాను" అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

# ఉపాధ్యక్షులుగా ఎనుముల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎంపికైన ఎనుముల కృష్ణ పద్మరాజుని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు దుసాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎనుముల కృష్ణ పద్మరాజు 1993లోనే పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులుగా అనేక బాధ్యతలు నిర్వహి స్తూ గత 30 సంవత్సరాలుగా జిమ్ము నిర్వ హిస్తూ అనేకమంది యువతకు ఫ్రీగా కోచింగ్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంద ని మొన్న విశాఖపట్నంలో జరిగే పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర సమావేశంలో ఈయన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గర్వ కారణం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎనుముల కృష్ణ పద్మరాజు లాంటి వ్యక్తులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పని చేయడం ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు ఈ కార్య క్రమంలో కొండేటిశ్వర్ గౌడ్ అరిగెలు తేజ వెంకటేష్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక శశికుమార్ అరెస్టు



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన శశికుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతనితో పాటు అతని భార్యను, మరో యువతిని అరెస్టు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నగరంలోని గ్రీన్‌సిటీ ప్రాంతానికి చెందిన బొమ్మిరెడ్డిపల్లి శశికుమార్ తండ్రి సోమరాజు హిందీ ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. ఆయన 1988లో మృతి చెందారు. దీంతో కారుణ్య నియామకంలో శశికుమార్‌కు భీమవరం ప్రాంతంలో ఆఫీస్ సబర్డినేట్‌గా ఉద్యోగం వచ్చింది. భీమవరం, జిన్నూరు, ఏలూరు డిఎన్‌టి బాల్సు హాస్టళ్లలో ఇతను పనిచేశాడు. అనంతరం 2014లో శశికి హాస్టల్‌వార్డెన్‌గా ఉద్యోగోన్నత లభించింది. ఇతను వార్డెన్‌గా భీమవరం జిల్లా పాలకొల్లు, పెనుగొండ, ఏలూరు జిల్లా కుక్కునూరు, ఉంగుటూరులలో పని చేశాడు. ప్రస్తుతం ఎర్రగుంటపల్లి బాలుర వసతి గృహంలో పని చేస్తున్నాడు. ఇతని మొదటి భార్య చనిపోవడంతో రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమె కూడా మృతి చెందడంతో ఏలూరు నగరానికి చెందిన ఫణిశ్రీని మూడో వివాహం చేసుకున్నాడు. ఆమెతో గ్రీన్ సిటీలో నివాసం ఉంటున్నాడు. నగరంలో ఇతను మనీ డిజిటల్ ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. నగరానికి మహిళ ఫొటోగ్రాఫర్లను పరిచయం చేసింది ఇతనేనని నగరంలో పలువురు చెబుతూ ఉంటారు. ఆ సమయంలో వారిని లైంగికంగా లోబరుచుకుని మాత్రమే ఫొటోగ్రఫీ నేర్పించేవాడని కూడా పుకార్లు షికారు చేసేవి. నగరంలో శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమం బాలికల వసతి గృహం పేరుతో దయానంద సరస్వతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నారు. మొదట ఈ స్వచ్ఛంద సంస్థను దయానంద స్వామి ఆధ్వర్యంలో ఓ వ్యక్తి నిర్వహిస్తుండేవాడు. ఆ వ్యక్తితో పరిచయం పెంచుకున్న శశి దయానంద స్వామికి దగ్గరై ఆయనకు మాయమాటలు చెప్పి అతని భార్య ఫణిశ్రీని నిర్వాకురాలిగా నియమించేలా చేశాడు. ఆమె మేనకోడలుగా బయ్యారపు లావణ్య అనే యువతిని కూడా ఈ స్వచ్ఛంద సంస్థకు పరిచయం చేసి ఆమెను కేర్ టేకర్‌గా ఏర్పాటు చేశాడు. వీరిద్దరి సమక్షంలో స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయంగా చేసుకుని బాలికలు నివసించే ప్రాంతంలో రాత్రులు కూడా అతను సంచరించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికను లావణ్య బలవంతంగా శశికుమార్ కారులో ఎక్కించగా అతను బాలికను బాపట్లలోని ఇదే ఆశ్రమానికి చెందిన మరో బ్రాంచ్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడ నుంచి బాలికను తీసుకొచ్చి ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపుతానని బెదిరించాడు. అంతేకాకుండా ఆ బాలికను, గదిలో ఉంటున్న మిగిలిన బాలికలను ఆరోజు రాత్రి 11 గంటల సమయంలో సరిగ్గా చదవడం లేదనే వంకతో చితకబాదాడు. ఈ నెల 17వ తేదీన ఆ బాలికలంతా కలిసి ఏలూరు రెండో పట్టణ పోలీసులకు జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేశారు. అదే రోజు రాత్రి రెండో పట్టణ సిఐ రమణ కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ముగ్గురు నిందితులను శుక్రవారం పాత బస్టాండ్ సమీపంలో అరెస్టు చేశారు. మూడు నెలల నుంచి శశికుమార్ బాలికలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని, నిందితులకు వీలైనంత ఎక్కువ శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నామని ఎస్‌పి తెలిపారు.

**శశికుమార్‌పై పలు ఆరోపణలు**

శశికుమార్ మనీ డిజిటల్ ఫొటో స్టూడియో ఏర్పాటు చేసిన తర్వాత ఎక్కువగా మహిళలకే ఫొటోగ్రఫీ నేర్పిస్తానని చెప్పి పలువురిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని అప్పట్లోనే పలు ఆరోపణలు ఉండేవి, కాని ఎవరూ ఇతనిపై ఇప్పటివరకు ఫిర్యాదు చేయలేదు. అంతేకాకుండా గ్రీన్ సిటీలో పెద్ద ఎత్తున ఇతను వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తూ ఉంటాడని కూడా స్థానికులు చెబుతున్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు



**నూజివీడు టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** నూజివీడు ట్రిపుల్ ఐటీలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి, రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ట్రిపుల్ ఐటీ అధికారులను ఆదేశించారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్న కారణంగా రెండు నెలలుగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడడం, విద్యార్థుల ఫిర్యాదుపై జిల్లా అధికారులు ట్రిపుల్ ఐటీలో ఆహారం, ఇతర సౌకర్యాల పరిశీలన, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆకస్మిక తనిఖీ చేసి ఆహారం నాణ్యత లేదని నిర్ధారించడంతో రాష్ట్ర ఉన్నతాధికారులు శుక్రవారం ట్రిపుల్ ఐటీని సందర్శించి పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో పోలా భాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నూజివీడు ట్రిపుల్ ఐటీలో చోటుచేసుకున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. ట్రిపుల్ ఐటీని పూర్తిస్థాయిలో ప్రక్షాళించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజా ప్రభుత్వం ప్రతిహామీని నిలబెట్టుకుంటుంది, ఇందులో సందేహం లేదు
- పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం నా గుండెల్లో ఉంటుంది
- ఇక్కడి నుంచే యువగళం పాదయాత్ర దండయాత్రగా మారింది
- మిషన్ రాయలసీమతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం
- జగన్‌రెడ్డివి అన్ని ఫేక్ ప్రచారాలు
- ఎన్.కోటూరు ప్రజావేదిక సభలో మంత్రి నారా లోకేష్














**బంగారుపాళ్యం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలు మాపై నమ్మకం ఉంచి 164 స్థానాల్లో గెలిపించారని, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం మండలం ఎన్. కోటూరులో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పరదాలు, బారికేడ్లు పెట్టుకుని తిరిగారు. ప్రజాప్రతినిధులు ఏనాడూ ప్రజలను కలవలేదు. చంద్రబాబు నాయకత్వంలో ప్రజాప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. 2023 జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించా. కుప్పం నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. 11 జిల్లాలు, 97 నియోజకవర్గాలు, దాదాపు 2వేల గ్రామాలు, 3132 కి.మీల పాదయాత్ర చేశా. అడుగడుగునా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నా. అవి చూసిన తర్వాతనే చంద్రబాబుతో చర్చించి బాబు సూపర్-6 మేనిఫెస్టో హామీలను రూపొందించడం జరిగింది. మీ లోకేష్ పాదయాత్ర చేస్తుంటే జగన్ రెడ్డి జీవో నెం.1 తీసుకువచ్చి అడుగడుగునా అడ్డుకున్నారు. రోడ్డుపై మీటింగ్ లు పెట్టవద్దంటూ జీవో తీసుకువచ్చారు. నన్ను అడుగడుగునా ఇబ్బందిపెట్టారు. స్టూల్ లాక్కున్నారు. మైక్ లాక్కుని కోర్టులో పెట్టారు. ఇప్పటికీ తిరిగివ్వలేదు. కోర్టులో ఉంది. జీవో నెం.1 మడిచిపెట్టుకోవాలని, ఈ యువగళం ఆగదని జగన్ రెడ్డికి ఆనాడే చెప్పా.

**బంగారుపాళ్యంలో యువగళం దండయాత్రగా మారింది**

బంగారుపాళ్యం వచ్చిన తర్వాత యువగళం దండయాత్రగా మారింది. బంగారుపాళ్యం క్రాస్ లో ఆనాటి డీఎస్పీ వచ్చి అమరన్నపై దాడి చేశారు. నేను నిలదీస్తే నాపై కేసుపెట్టారు. ఇలా 23 కేసులు నాపై పెట్టారు. తగ్గేదే లేదని ఆనాడే చెప్పా. ఈ రోజు గర్వంగా చెబుతున్నా. అదే బంగారుపాళ్యంలో నిల్చున్నా. ఏ బిల్డింగ్ పై నుంచి నేను మాట్లాడానో అదే బిల్డింగ్ వద్ద సెల్ఫీలు తీసుకున్నా. బంగారుపాళ్యాన్ని నేను ఎప్పటికీ మర్చిపోను. ఆనాడు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. డయాలసిస్ సెంటర్ కావాలని ప్రజలు కోరితే వంద రోజుల్లో హామీని నిలబెట్టుకున్నా. ఐదు పడకలతో డయాలసిస్ సెంటర్ మన ప్రభుత్వం మీకోసం ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ.3 కోట్లు ఖర్చు చేశాం. 43 ఏళ్ల వ్యక్తి డయాలసిస్ చేయించుకుంటున్నారు. దీనిపై చర్యలు చేపడతాం. నీరు కలుషితం కాకుండా చూస్తాం. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తాం. పనులు కూడా త్వరలో ప్రారంభిస్తాం.

**జగన్‌రెడ్డివి అన్ని ఫేక్ ప్రచారాలు**

విజయవాడకు వచ్చిన వరదల్లో చంద్రబాబు కుర్రోడిలా జేసీబీలు ఎక్కి ప్రజలను ఆదుకున్నారు. జగన్ రెడ్డి మాత్రం విమర్శలు చేస్తున్నారు. ఫేక్ జగన్ లా మారారు. మెగా డీఎస్సీ



ఏర్పాటుచేస్తానని చెప్పి, సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ జగన్ రెడ్డి మాటతప్పారు. రాజారెడ్డి రాజ్యాంగంతో ప్రజలను ఇబ్బంది పెట్టారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పద్ధతి ప్రకారం హామీలు అమలు చేస్తున్నాం. పెన్షన్ ను రూ.3 వేల నుంచి రూ.4వేలు చేశాం. జగన్ రెడ్డి వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. దివ్యాంగులకు మేం రూ.3వేల నుంచి రూ.6వేల వరకు పెన్షన్ పెంచాం. పూర్తి అంగవైకల్యం ఉన్న వారికి రూ.15వేలు చేశాం. యువతకు ఉద్యోగాల కల్పన కోసం చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు తీసుకువచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉన్నారు.

**మిషన్ రాయలసీమతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం**

మిషన్ రాయలసీమ ప్రకటించాం. పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తీసుకువస్తాం. మన ప్రాంతంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేస్తాం. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తాం. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ను జగన్ రెడ్డి రద్దు చేశారు. మేం వంద రోజుల్లోనే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం.

**ప్రతి హామీని ప్రజాప్రభుత్వం నిలబెట్టుకుంటుంది**

ప్రకాశం బ్యారేజీలో పడవలు వదిలి లంక గ్రామాలను ముంచాలని చూశారు. జగన్ రెడ్డి అడుగడుగునా కుట్రలు చేస్తున్నారు. సొంత బాబాయిని చంపి నింద చంద్రబాబుపై వేశారు. పింక్ డైమండ్ పేరుతో మాపై దుష్ప్రచారం చేశారు. తిరుమల లడ్డూలో నాణ్యత లేకుండా చేశారు. నిత్యాన్నదానం నాసిరకంగా చేశారు. చంద్రబాబు వచ్చిన వెంటనే టీటీడీ ప్రక్షాళనకు నడుం బిగించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారు. వైవీ సుబ్బారెడ్డి అవినీతి కోసం ఇదంతా చేశారు. దేవుడితో పెట్టుకున్నారు. 175 నియోజక వర్గాల్లో 164 స్థానాలు ఎన్డీయేకు అప్పగించారు. బాధ్యతతో వ్యవహరిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా ప్రవర్తించం. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తాం. ప్రతి హామీని మన ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఐదేళ్లలో ఎన్ని కష్టాలు పడ్డామో చూశాం. నిత్యావసర ధరలు ఆనాడు పెంచారు. పద్ధతి ప్రకారం అన్నీ చేస్తున్నాం. నిత్యావసర ధరలు తగ్గిస్తాం.

**పూతలపట్టు, బంగారుపాళ్యంను అభివృద్ధి చేస్తాం**

పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం నా గుండెల్లో ఉంటుంది. నాపైన డీఎస్పీ దాడిచేస్తే, లాఠీ, స్టూల్ లాక్కుంటే ఇక్కడి ప్రజలే అండగా నిలిచారు. జీవో నెం.1 ద్వారా లాఠీఛార్జి చేయాలని చూశారు. కానిస్టేబుళ్లు కూడా సహాయనిరాకరణ చేశారు. బంగారుపాళ్యం నుంచి పాదయాత్ర దండయాత్రగా మారి విశాఖ వరకు చేరింది. పూతలపట్టు నియోజకవర్గాన్ని, బంగారుపాళ్యాన్ని అభివృద్ధి చేస్తా.

**ప్రశ్నలు-సమాధానాలు**

ప్రజావేదిక కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించడంతో పాటు మంత్రి నారా లోకేష్ ను పలు ప్రశ్నలు అడిగారు. ఆయన సమాధానం చెప్పారు.

**వీరరాఘవుల నాయుడు, సదకుప్పం గ్రామం**

నారా లోకేష్ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేశారు. ప్రతి వంద కి.మీలకు ఓ హామీ ఇచ్చారు. అందులో భాగంగానే బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రాన్ని వంద రోజుల్లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా అన్ని హామీలు నెరవేరుస్తారా?

**మంత్రి నారా లోకేష్:** డయాలసిస్ సెంటర్ హామీని నెరవేర్చుకున్నాం. ప్రతి హామీని ఇదేవిధంగా నెరవేరుస్తాం. గతంలో డయాలసిస్ సెంటర్ లేనప్పుడు ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడు దానికి ఫుల్ స్టాప్ పెట్టాం.

**వైష్ణవి, బంగారుపాళ్యం**

ప్రతి ఏటా జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. మొదటి జాబ్ కేలండర్ ఎప్పుడు ఇస్తారు? జగన్ మళ్లీ వస్తాడని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు జాబ్‌లు సాధ్యమా?

**మంత్రి నారా లోకేష్:** బాబుగారు చేసిన ఐదు సంతకాల్లో ఒక సంతకం డీఎస్సీ ద్వారా 16,400 పోస్టుల భర్తీ చేసేందుకు తొలి అడుగు వేశాం. జనవరికి జాబ్ కేలండర్ ఇస్తాం. యూనిఫైడ్ పోర్టల్ తీసుకువస్తాం. ఖాళీలన్నీ పద్ధతి ప్రకారం భర్తీ చేస్తాం. బాబుగారు అంటే బ్రాండ్. దీంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఏపీకి వస్తున్నారు. టాటా సంస్థ ఛైర్మన్ బాబుగారితో ముఖాముఖి కలిశారు. 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తాం. ఎన్నాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్తాం. పొరుగు రాష్ట్రాలవారే ఇక్కడికి వచ్చేలా చేస్తాం. జగన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చాలా నష్టోయాం.

**గ్రీష్మ, బంగారుపాళ్యం**

కాదంబరి జత్వాని విషయంలో గత ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది. దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు? ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు ఏం చేస్తారు?

**మంత్రి నారా లోకేష్:** కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ బలోపేతం చేసి మహిళలను గౌరవించేలా చేస్తాం. వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తాం. మహిళల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ లను సస్పెండ్ చేశాం. తప్పుచేసిన వారిని వదిలిపెట్టం.

**వరుణ్, కాకర్లవారిపల్లి, కాణిపాకం**

**చిత్తూరుకు ఎలాంటి పరిశ్రమలు తీసుకువస్తారు?**

**మంత్రి నారా లోకేష్:** గతంలో చంద్రబాబునాయుడు గారు ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో చిత్తూరును దేశం, ప్రపంచంలోనే నెం.1గా రూపుదిద్దుతాం. ఇప్పటికే అనేక మందితో నేను మాట్లాడా. గత ప్రభుత్వ వైఖరి వల్ల కొంత వెనకడుగు వేస్తున్నారు. బతిమిలాడైనా వారిని తీసుకువస్తా. కేంద్రంలో కూడా మోడీ గారు ఏపీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని చెబుతున్నారు. మోడీ-బాబు జోడి అభివృద్ధి ట్రైన్‌ను స్పీడ్‌గా పట్టాలెక్కిస్తారు.

# చరిత్ర సృష్టించిన బుమ్రా

**బెంగళూరు:** చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్ల మార్క్ ను అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారత ఆరో ఫాస్ట్ బౌలర్‌గా బుమ్రా చరిత్రకెక్కాడు. ఇక ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 400 వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్ల జాబితాలో అత్యల్ప సగటును కలిగిన రెండో ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 21.01 సగటుతో 400 వికెట్లు పడగొట్టాడు. అగ్రస్థానంలో వెస్టిండీస్ పేసర్ జోయెల్ గార్నర్ ఉన్నాడు. అతను 20.20 సగటుతో వికెట్లు పడగొట్టాడు. ఇక 30 ఏళ్ల బుమ్రా టెస్టుల్లో 170 వికెట్లు, వన్డేల్లో 149, టీ20 ఫార్మాట్‌లో 89 వికెట్లు తీశాడు. భారత్‌లో ఆడిన తొమ్మిది టెస్టుల్లో బుమ్రా 15.94 సగటుతో ఏకంగా 37 వికెట్లు సాధించాడు. బుమ్రా కంటే ముందు 400 వికెట్ల ఘనతను భారత్ తరఫున తొమ్మిది బౌలర్లు అందుకున్నారు. అనిల్ కుంబ్లే (953 వికెట్లు, 499 ఇన్నింగ్స్‌ల్లో), రవిచంద్రన్ అశ్విన్ (744 వికెట్లు, 369 ఇన్నింగ్స్‌ల్లో), హర్భజన్ సింగ్ (707 వికెట్లు, 442 ఇన్నింగ్స్‌ల్లో), కపిల్ దేవ్ (687 వికెట్లు, 448 ఇన్నింగ్స్‌ల్లో), జహీర్ ఖాన్ (597 వికెట్లు, 373 ఇన్నింగ్స్‌ల్లో), రవీంద్ర జడేజా (570 వికెట్లు, 397 ఇన్నింగ్స్‌ల్లో), శ్రీనాథ్ (551 వికెట్లు, 348



ఇన్నింగ్స్‌ల్లో), మహ్మద్ షమి (448 వికెట్లు, 245 ఇన్నింగ్స్‌ల్లో), ఇషాంత్ శర్మ (434 వికెట్లు, 280 ఇన్నింగ్స్‌ల్లో), బుమ్రా (401 వికెట్లు, 227 ఇన్నింగ్స్‌ల్లో) ఈ ఘనత సాధించారు. కాగా, బుమ్రా ధాటికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 149 పరుగులకే కుప్పకూలింది. షకిబ్ అల్ హసన్ (32బీ 64 బంతుల్లో, 5 ఫోర్లు) టాప్ స్కోరర్. మెహది హసన్ మిరాజ్ (27బీ 52 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్), నజ్ముల్ హొస్సేన్ షాంటో (20బీ 30 బంతుల్లో, 3 ఫోర్లు) పరుగులు చేశారు. బుమ్రా నాలుగు వికెట్లు, ఆకాశ్ దీప్, సిరాజ్, జడేజా చెరో రెండు వికెట్లు తీశారు.

# రోహిత్ శర్మ వైఫల్యం.. నాలుగోసారి మాత్రమే!



**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. తొలి ఇన్నింగ్స్‌లో 6 పరుగులే చేసి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతిని వెంటాడి స్లిప్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. రెండో ఇన్నింగ్స్‌లోనైనా సత్తా చాటుతాడని ఆశించిన అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు. మరోసారి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. 5 పరుగులే చేసిన టాస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఇలా రెండు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ సింగిల్ డిజిట్‌కే వెనుదిరగడం అతని కెరీర్‌లోనే నాలుగో సారి మాత్రమే. గతంలో 2015లో శ్రీలంకతో జరిగిన టెస్ట్‌లో, 2015, 2023లో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్‌ల్లో రోహిత్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లో సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యాడు. రెండో టెస్ట్‌లోనైనా రోహిత్ చెలరేగాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# అందుకే విరాట్ కోహ్లీ డీఆర్‌ఎస్ తీసుకోలేదు !



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఘోర తప్పిదం చేశాడు. తన వికెట్ విషయంలో డీఆర్‌ఎస్ తీసుకోకుండా మూల్యం చెల్లించుకున్నాడు. భారత రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగాడు. అయితే రీప్లేలో బంతి విరాట్ కోహ్లీ బ్యాట్‌ను తాకినట్లు తేలింది. సాధారణంగా రివ్యూ తీసుకునే కోహ్లీ.. ఈ సారి మాత్రం శుభ్‌మన్ గిల్ చెబుతున్నా వినకుండా పెవిలియన్ చేరాడు. భారత రెండో ఇన్నింగ్స్ సందర్భంగా మెహ్‌దీ హసన్ మీరాజ్ వేసిన 20వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ రెండో బంతిని హసన్ మీరాజ్.. స్టంప్ టూ స్టంప్ వేయగా.. కోహ్లీ అక్రాస్ ది వికెట్ ఆడబోయాడు. కానీ మిస్ టైమ్ అయిన బంతి ప్యాడ్లను తాకింది. వెంటనే మెహ్‌దీ హసన్ అప్పీల్ చేయగా.. అంపైర్ రిచర్డ్ కెటిల్ బరో ఔటిచ్చాడు. రివ్యూ తీసుకోవాలని శుభ్‌మన్ గిల్ సూచించినా వినకుండా కోహ్లీ పెవిలియన్ చేరాడు. అయితే రీప్లేలో బంతి.. బ్యాట్‌ను తాకినట్లు స్పష్టమైంది. ఈ వీడియోను చూసి రోహిత్ శర్మ షాకయ్యాడు. తీవ్ర అసహనానికి గురైన అతను రివ్యూ తీసుకోవాల్సింది కదా? అని కోహ్లీతో అన్నాడు. శుభ్‌మన్ గిల్ సైతం అయ్యో అంటూ రియాక్షన్ ఇచ్చాడు. ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ కెటిల్ బరో మాత్రం నవ్వుకున్నాడు. అయితే కోహ్లీ ఎందుకు డీఆర్‌ఎస్ తీసుకోలేదా? అనే చర్చ జోరుగా సాగుతోంది. గతంలో ఎల్బీడబ్ల్యూల విషయంలో కోహ్లీ రివ్యూ తీసుకునేవాడు. ఔట్ అని తెలిసినా కూడా సమీక్షించుకునేవాడు. కానీ ఈ సారి మాత్రం మూడు రివ్యూలు అందుబాటులో ఉన్నా తీసుకునేందుకు సాహసించలేదు. నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు భయపడే కోహ్లీ రివ్యూ తీసుకోలేదని నెటిజన్లు సెటైర్లు పేల్చుతున్నారు. కోహ్లీ అక్రాస్‌ది లైన్ ఆడే సమయంలో బంతి ముందుగా బ్యాట్‌కు తాకిందా? ప్యాడ్‌కు తాకిందా? అనే విషయాన్ని పసిగట్టలేకపోయాడు. ఫార్వార్డ్ మూమెంటమ్‌లో ఉండటంతో.. బంతి బ్యాట్‌కు తాకిన విషయాన్ని గుర్తించలేకపోయాడు. పైగా బంతి స్టంప్ టూ స్టంప్ వేయడంతో బ్యాట్‌కు తాకలేదని భావించి రివ్యూ తీసుకోకుండా వెనుదిరిగాడు. అంతే తప్పా గంభీర్‌కు భయపడో.. రివ్యూ వృథా అవుతుందనో అతను అలా చేయలేదు.

# రెండో రోజే 17 వికెట్లు.. భారీ ఆధిక్యం దిశగా భారత్ !



**బెంగళూరు:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో భారత్ పట్టు బిగించింది. భారత బౌలర్లు నిప్పులు చెరగడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 227 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 23 ఓవర్లలో 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(10), రోహిత్ శర్మ(5), విరాట్ కోహ్లీ(17) విఫలమైనా.. శుభ్‌మన్ గిల్(33 బ్యాటింగ్), రిషభ్ పంత్(12 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా రెండో రోజు ఆటను ముగించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టాస్కిన్ అహ్మద్, నహిద్ రాణా, మెహ్‌దీ హసన్ మీరాజ్ తలో వికెట్ తీసారు. రెండో రోజు పూర్తిగా బౌలర్ల ఆధిపత్యం నడిచింది. మొత్తం 17 వికెట్లు పడ్డాయి. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 308 పరుగులకు చేరింది. భారత్ 376 ఆలౌట్.. అంతకుముందు 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు కుప్పకూలింది.

# మిలన్ ఫ్యాషన్ వీక్‌లో కళ్లన్నీ తమన్నాపైనే!



తమన్నా భాటియా ఏం చేసినా అది యూనిక్ గా ఉంటుంది. ఇటీవల ప్రత్యేక గీతాల్లోను తనదైన ముద్ర వేస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది. తమన్నా భాటియా ఏం చేసినా అది యూనిక్ గా ఉంటుంది. ఇటీవల ప్రత్యేక గీతాల్లోను తనదైన ముద్ర వేస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది. రెండు దశాబ్దాల కెరీర్ రన్ సాగించినా కానీ తమన్నా క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదని నిరూపణ అవుతోంది. కేవలం సినిమాలతోనే కాదు తనదైన ఫ్యాషన్ సెన్స్ తోను ఈ భామ ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. ప్రతిసారీ ఫ్యాషన్ ప్రియులను ఆశ్చర్యపరిచే కొత్త వేషధారణలతో మిల్కీ కనిపిస్తోంది. ప్రత్యేకమైన రూపాన్ని ఎలివేట్ చేసేందుకు సరిహద్దులను చెరిపేసే ఫ్యాషన్ మార్గదర్శకురాలిగా తనదైన ముద్ర వేస్తోంది. సినిమా ప్రమోషన్లు లేదా సాధారణ విమానాశ్రయ దుస్తుల వరకు ఆధునిక శైలితో క్లాస్‌ని ఎలా మిళితం చేయాలో తమన్నాకు బాగా తెలుసు. ఇటీవలి మిలన్ ఫ్యాషన్ వీక్ SS25 ప్రదర్శన షో స్టాపర్ గా నిలిచింది. బోల్డ్ లుక్ లో మాబ్ వైఫ్ లుక్ తో మిల్కీ మతులు చెడగొట్టింది. ప్రఖ్యాత లీపాక్షి ఎల్లవాడి రాబర్టో కావల్లి సెల్ఫ్ నుండి ప్రత్యేకంగా రూపొందించిన డిజైనర్ దుస్తులలో తమన్నా అద్భుతంగా తనను తాను ఆవిష్కరించుకుంది. బ్రౌన్ అండ్ వైట్ ఫాక్స్ లెదర్ ప్యాంట్ ధరించి కాంబినేషన్ డిజైనర్ టాప్‌తో స్పెషల్ గా కనిపించింది. ఈ దుస్తులకు విలా సవంతమైన ఊల్ ఓవర్‌కోట్ ని జోడించింది. ఇటీవలి కాలంలో ఈ బ్యూటీ యూ నిక్ లుక్ లలో ఇది ఒకటి. తమన్నా భాటియా నిరంతరం ఫ్యాషన్ ప్రపంచంలో ఫేవరెట్‌గా మారుతోంది. ఇదివరకూ మిలన్ 2024 ప్రదర్శనకు ముందు మరొక అద్భుతమైన లుక్‌తో ప్రజలను ఆశ్చర్యపరిచింది. కాక్‌టెయిల్ గ్లామ్ డిజైనర్ దుస్తులతో కనిపించి ఈవెంట్లో అహూతులు నోరెళ్లబెట్టేలా చేసింది. రాహుల్ మిశ్రా డిజైన్ చేసిన స్పెషల్ డ్రెస్ గురించి ఫ్యాషన్ ప్రియుల్లో బోలెడంత చర్చ సాగింది.

# అందాల బుట్టబొమ్మ గ్లామర్ హొయలు



తెలుగు ప్రేక్షకులకు ఒక లైలా కోసం, ముకుంద సిని మాలతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. తెలుగు ప్రేక్షకులకు ఒక లైలా కోసం, ముకుంద సిని మాలతో పరి చయం అయిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. మొదటి రెండు సినిమాలూ బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టలేదు. పైగా ఆ రెండు సినిమాల్లోనూ పూజా హెగ్డే నటనకు, అందానికి, గ్లామర్ కి పెద్దగా మార్కులు పడలేదు. దాంతో ఆ రెండు సినిమాలు టాలీవుడ్ లో ఆమెకు గుర్తింపును తెచ్చి పెట్టలేదు. ఆ రెండు సినిమాల తర్వాత దాదాపు రెండేళ్లు బాలీవుడ్ కి వెళ్లి పోయిన పూజా హెగ్డే రీ ఎంట్రీ లో అల్లు అర్జున్ కి జోడీగా 'డీజే' సినిమాలో నటించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఒక్కసారిగా పూజా అందానికి అభిమానులు పెరిగి పోయారు. డీజే సినిమాలో పూజా హెగ్డే చేసిన స్కిన్ షో ఒక్కసారిగా ఆమెను వార్తల్లో నిలపడం జరిగింది. అందాల ముద్దుగుమ్మ అంటూ అభి మానులు పిలు చుకుంటూ బుట్ట బొమ్మ అంటూ అందరితో అని పిం చుకున్న పూజా హెగ్డే ఈ మధ్య కాలంలో సినిమాల పరంగా కాస్త స్లో అయింది. తిరిగి ఇండస్ట్రీలో బిజీ అవ్వడం కోసం ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈమె సోషల్ మీడియాలో ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ గా జరుగుతూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ అందాల ఫోటో షూట్స్ ఆకట్టు కుంటున్నాయి. అందమైన పూజా హెగ్డే అందంను మరింత పెంచే విధంగా ఈ ఔట్ ఫిట్ ఉందనే కామెంట్స్ కొందరు చేస్తూ ఉంటే, ఇంతటి అందగత్తెకు ఎందుకు ఆఫర్లు తగ్గాయి, సినిమాల్లో ఎందుకు ఇంత త్వరగా ఫేడ్ ఔట్ అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న పూజా హెగ్డే మళ్లీ ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చి బిజీ అవ్వాలని కోరుకుంటున్నట్లుగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ ప్రస్తుతం పూజా హెగ్డే చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. వచ్చే ఏడాదిలో ఒక హిందీ సినిమా, ఒక తమిళ సినిమాతో ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అవి ఎంత వరకు వర్కౌట్ అవుతాయి అనేది క్లారిటీ లేదు. ముందు ముందు సినిమాల్లో పూజా హెగ్డే అందంతో పాటు అభినయంతో అలరించేందుకు గాను ప్రయత్నాలు చేస్తోంది. ఇతర హీరోయిన్స్ మాదిరిగా పూజా హెగ్డే సైతం లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసేందుకు ఆసక్తిని కనబర్చుతోంది. మరి ఆ ఆఫర్లు అయినా ఈ అమ్మడికి దక్కేనా అనేది చూడాలి.


# వీరమల్లు-2 పవన్ తో సాధ్యమేనా?



సినిమా విషయంలో ఎలాంటి జాప్యం చోటు చేసుకుందో తెలిసిందే. షూటింగ్ కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. కానీ ఇంతవరకూ షూటింగ్ పూర్తవ్వలేదు. అందుకు కారణాలు అనేకం అయినా? పవన్ కళ్యాణ్ సవ్యంగా కేటాయించకపోవడం వల్లే షూటింగ్ అనుకున్న సమయానికి పూర్తి అవ్వలేదు అన్నది వాస్తవం. ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన తర్వాత పవన్ సినిమా ని ప్రకటించడం..ఆ తర్వాత ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవ్వడం..అనంతరం ఉస్తాద్ భగత్ సింగ్ తెరపైకి రావడం...దాన్ని పట్టాలెక్కించడం ఇలా పెద్ద కథే నడిచింది. మధ్యలో కరోనా కూడా అడ్డంకిగా మారింది. ఇంకా పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీ అవ్వడం....అపై ఎన్నికల హడావుడి ఇలా అన్ని కలిసి వీరమల్లు షూటింగ్ పై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. ఇంకా పవన్ పై 20 రోజులు షూటింగ్ పెండింగ్ ఉంది. అందుకోసం ఈనెల 23 నుంచి డేట్లు ఇచ్చారు. నాటి నుంచి 20 రోజులు కంటున్యూగా వీరమల్లు సెట్స్ కి వెళ్తారు. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే హరిహర వీరమల్లు పార్ట్ -2 కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. కానీ పవన్ బిజీ షెడ్యూల్ లో పార్ట్ -2ని పూర్తి చేయడం అన్నది జరిగే పనేనా? అన్నది అతి పెద్ద ప్రశ్న. మొదటి భాగం పూర్తి చేయడా నికే సంవత్సరాలు పడుతుంది. ఇక రెండో భాగం అంటే అంతకుమించి శ్రమించాల్సి ఉంటుంది. తొలి భాగం సమయంలో పవన్ సినిమా కోసం ప్రత్యేకంగా కత్తియుద్ధంలో తర్ఫీదు తీసుకున్నారు. నిపుణుల ఆధ్వర్యంలో అవసరమైన ట్రైనింగ్ తీసుకున్నారు.

## ఫోటోగ్రాఫర్ పిల్లి రాజేష్ మరణం పట్ల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపం

**- కుటుంబ సభ్యులకు రూ 40వేలు ఆర్థిక సాయం అందజేత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల స్వర్గస్తులైన రాజమండ్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి రాజేష్ సంతాప సభ రాజమండ్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరి శ్రీను అధ్యక్షతన తొర్రేడు బాంబే కాలనీ లో జరిగింది.రాజేష్ మరణం పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెల్పింది. ఈసందర్భంగా అధ్యక్షుడు సిరి శ్రీను, మాట్లాడుతూ రాజేష్ లేని లోటు తీర్చ లేనిదన్నారు యూని యన్ కి ఏం అవసరం వచ్చిన అన్ని ముందుండి నడిపించేవారని అన్నారు గౌరవ సలహాదారులు కోని శ్రీను, మాట్లాడుతూ రాజేష్ ఎప్పుడు నవ్వుతూ ఉంటూ అందరితో ఆప్యాయంగా ఉండేవాడన్నారు. గౌరవ సలహాదారులు రావ్ అండ్ రావ్ మాట్లాడుతూ యూనియన్ అన్ని పనులు చు రుగ్గా చేస్తూ ఉషారుగా ఉండే రాజేష్ ఇప్పటికీ నా కళ్ళ ముందు కనపడుతూనే ఉన్నారని అన్నారు. గౌరవ సలహాదాలు కేతా శ్రీను మాట్లాడుతూ రాజేష్ లాంటి మంచి వ్యక్తిని ఇక చూడ లేమన్నారు. గౌరవ సలహా దారులు ప్రభాకర్, సెక్రెటరీ లీలా నాగు, ట్రెజరర్ ఆషా రాంబాబు, కోఆర్డినేటర్ వానపల్లి బాబి,సలహాదారులు మయూరి శివ,ఎస్ అండ్ ఎస్ శేఖర్,బొక్క గంగాధర్,తాడి చిన్ని, సిరి షణ్ముఖ,గుత్తుల కిరణ్, జెకె కిరణ్, వి. శివ, గుర్రం నాగబాబు, ఎస్. బుజ్జి,సుంకర రాంబ ాబు, పేర్రాజు, ఎస్పీ ప్రసాద్ ఎం.రాం బాబు, ఆకుల సూరిబాబు, లాలాచెరువు ఆనంద్, రవీంద్ర,రెడ్డి , లక్ష్మణ్, ఎల్ ఈ డి గిరి, ఎల్ ఈ డి రాహుల్, తదితరులు పాల్గొన్నారు. యూ నియన్ గౌర సలహాదారులు రావు అండ్ రావు గ్రూప్ నుంచి వీడియో గ్రాఫర్ సభ్యులు, సంకూరి బుజ్జి గ్రూప్ నుంచి యూనియన్ సభ్యులు, అలాగే గుర్రం నాగబాబు ఫ్రెండ్స్ నుంచి కూడా కొంత మొత్తం సేకరించారు. సేకరించిన మొత్తం రూ 40,000లను పిల్లి రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి రాటమహోత్సవం





**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎర్రకొండ హైవే స్కూల్ దగ్గర శ్రీ కనకదుర్గ ఆధ్యాత్మిక పీఠం నందు అమ్మవారి రాట మహో త్సవాన్ని గురుభవాని రాజు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుభవాని రాజు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలి పారు. వచ్చేనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు దశమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతాయని, ఈ తొమ్మిది రోజులు కుంకుమ పూజలు, అర్చనలు కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతాయని తెలి పారు. అలాగే బోనాలు పండుగను ఘనంగా నిర్వహిస్తామని, అమ్మవారు ఊరేగింపుగా పుర విధుల గుండా ఊరేగింపుగా వెళ్తారని పేర్కొ న్నారు. ఈ పండుగలను భక్తులందరూ సమిష్టిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. గ్రామ శ్రేయస్సు కోరి కుంకుమ పూజలు, బోనాలు, అమ్మవారి ఊరేగింపు పలు దైవిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మహిళా భక్త బృందం వారు మాట్లాడుతూ ఎంతో నియమ నిష్ఠలతో ఈ నవరాత్రి వేడుకలు జరుపుకున్న వారికి అమ్మవారి కృపా కటాక్షములు కలుగుతాయని అన్నారు. ఈ రాట మహోత్సవ కార్యక్రమంలో శీర సాయి లక్ష్మి, సూర్య ప్రభాకర్, బండి అర్జున రావు, బోదూరి రాంబాబు, మచ్చకర్ల అప్పారావు, లావేటి బురయ్య, సోమిరెడ్డి నాయుడు, కలగా రమణ, పేపులు రాము,ఎం వి బ్రహ్మం, దేవి శెట్టి దొరబాబు,గున్న సత్తిబాబు, సోమిరెడ్డి సత్తిబాబు,పిల్ల త్రినాథ్, ముమ్మడి తులసమ్మ, చొల్లంగి లక్ష్మి,కసే గంగ, అప్పని కనక, బొడ్డేటి ధనలక్ష్మి, తేడ సోమేశ్వరి, లక్ష్మి రాజ్యం, పొగురి సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టి,కేసు పై డి ఎస్పీ విచారణ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మం డలం ఓడలరేవు సముద్ర బీచ్ రిసార్ట్స్ లొ వంట కుక్ మట్టా దుర్గాప్రసాద్ పై మందు బాటిల్ తో దాడి చేసిన కోమరిగిరిపట్నం గ్రామానికి చెందిన బన్నీ, రమేష్, సురేష్ పై హత్య యత్నం, ఎస్సి, ఎస్టి, అట్రా సిటీ కేసు అల్లవరం పోలీస్ స్టేషన్ లొ నమోదు చేసారు. శుక్రవారం అమలా పురం డిఎస్పీ ప్రసాద్ అమలాపురం కిమ్స్ హాస్పిటల్ లొ చికిత్స పొందుతున్న మట్టా దుర్గా ప్రసాద్ వద్దకు వెళ్లి కేసు విచారణ పై ఆరాతీశారు. బాధితుడు అడిగి వివరాలు సేకరించారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది., ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి.., పంచాయతీ కార్యదర్శి దుర్గా శ్రీన, టిడిపి యువత మండల అధ్యక్షులు ముత్యాల బాబి.., జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ల శ్రీనివాసరావు దొమ్మేటి రాజు, నాయకులు.., ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులకు.., గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇది మంచి ప్రభుత్వం సజావుగా నిర్వహించాలి

## ఎంపిడిఓ కృష్ణ మోహన్





**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం" పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత 100 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అయిన పింఛన్ల సొమ్ము పెంపు, మెగా డి ఎస్సీ, రైతులకు ధాన్యం కొనుగోలు సొమ్ము విడుదల, అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు, ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు వంటి కర పత్రం రూపంలో ఇంటింటికీ వెళ్లి సచివాలయం సిబ్బంది పంపిణీ చేయాలని ఆదేశించారు. 21 గ్రామ పంచాయతీల కు నియమించిన ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించి ఈ నెల 26 నాటికి పూర్తి చేయాలన్నారు. అమలాపురం శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు 21.9.24 న దేవగుప్తం లో 25.9.24 న గుండే పూడి లో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక నిర్వహిస్తారని మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులకు, పాత్రికేయులకు ఈ కార్యక్రమం పై తగు సమాచారం కార్యదర్శులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి లక్ష్మణ రావు, ఈఓ ఆర్డీ ఎన్ వి సత్యనారాయణ, కార్యదర్శులు రాజమోహన్ శ్రీనివాస్ సత్యనారయణ శివ శంకర్ ప్రసాద్ వీర బాబు, మృదుల, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099956647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com